PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

అందమైన వజ్రములు
స్వి గుణోత్కృష్టమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అతి మంచిదై వుండాలి
పైగా మీరే యివ్వదలించి
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

303884

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 9-8-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 128, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజు డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

రాష్ట్రంలో దుర్భిక్షస్థితి నివారణకు కేంద్రప్రభుత్వం పూర్తి సహాయం

హైదరాబాదులో చర్చల పిమ్మట కేంద్రమంత్రి శ్రీ షిండే ప్రకటన

భూగర్భజలాల వినియోగానికి, ఎత్తిపోత సాగులకు శ్రద్ధ చూపాలని సలహా

ఖరీఫ్ పంటల రక్షణకు, రాబీ పంటల కోసం ముందు జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వంచే చర్యలు

డెల్టా జిల్లాలలో దుర్భిక్ష నివారణకై భూగర్భ జలాలను పైకి తేవడానికి, పదులు ఏరులు వున్నచోట ఎత్తిపోత సాగుకు రాష్ట్ర ప్రభుత్వము ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చింపదలచి వున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వము సహాయముచేయ సిద్ధముగా వున్నదని ముఖ్యమంత్రికి ఇవ్వాళ అభయము ఇచ్చామని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షిండే పత్రికా ప్రతినిధులకు లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి గృహంలో మాట్లాడుతూ చెప్పారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 8 :

కేంద్రమంత్రి, కేంద్రప్రభుత్వ ఆహార శాఖ కార్యదర్శి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మత్స్య శాఖ మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు, కొందరు ఇతర మంత్రులు, అధికారులతో రాష్ట్రంలో దుర్భిక్ష నివారణకు తక్షణం తీసుకోవలసిన చర్యల గురించి జూబిలీ హాలులో రెండు గంటల సేపు ఇవ్వాళ చర్చలు జరిపారు.

రాష్ట్రంలోని 21 జిల్లాలలోను 19 జిల్లాలు వర్షాభావం వల్ల దెబ్బతిన్నవని ఖరీఫ్ పంటను రక్షించడానికి, రాబిపంటకు ఇప్పటినుంచే జాగ్రత్త పడటానికి సద్యో ఫలితాలు యిచ్చే పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ స్వోమత, కార్యసాధన దక్షతను బట్టి చాలా వరకు తాము ఆర్థికంగా సహాయ పడగలమని శ్రీ షిండే చెప్పారు.

శ్రీ షిండే ఇంకా యిలా చెప్పారు:

"దుర్భిక్షము, ఆహార పరిస్థితి గూర్చి ఇక్కడి ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడటానికి వచ్చాము. ముఖ్యమంత్రిని, అధికారులను కలుసుకుని పరిస్థితిని గూర్చి మాట్లాడాము. విమానంలోనుంచి నేను చూస్తూ వుంటే నేను ఇక్కడకు వచ్చే టప్పుడు మామూలుగా ఆగస్టు మాసములో కనిపించే పచ్చిక, పచ్చని చేలు, పుష్కలమైన చెరువులు ఈ సారి కనిపించలేదు. మీ ముఖ్యమంత్రి ఇక్కడి పరిస్థితి, పంటలు నీరు లేక మాడిపోతున్న స్థితి కండ్లకు కట్టేట్లు చెప్పారు.

నూటికి 40 వంతులు నాట్లు పడలేదని చెప్పారు. ఎక్కడైతే నీరు లభ్యమవుతుందో అక్కడ మళ్లు ఎండి పోకుండా రక్షించాలి. ఇప్పుడు పంటకు వచ్చిన వాటిపరిస్థితి చెడుగా లేదు. వచ్చే పంట మళ్ళు సరిగా లేవు. ఇక జొన్న విషయము కూడా చాలా చెడుగానే వున్నది. వేరుశన విషయమూ అంతే.

ఈ పరిస్థితినుంచి బయటపడటం ఎలా అని మేము సమాలోచనలు చేశాము. దుర్భిక్షముతో బాధపడేవారికి ఉపాధి కల్పించాలి. వర్షపాతములేనిదేశమంతా ఒక విధముగా లేదు. ఉత్తర హిందూస్థానములో నిన్న, మొన్న కొంత వానలు పడటంతో కొంత పరిస్థితి మారింది. ఇక్కడ ఇంకా మేఘాల సంచారమే తప్ప చినుకులు సరిగా పడటములేదు.

మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లలో పరిస్థితి సరిగా లేదు. ప్రణాళికా సంఘము, కేంద్ర ఆహార శాఖ వ్యవసాయ శాఖ ఈ పరిస్థితినుంచి బయటపడే మార్గాల గురించి శ్రద్ధగా సమాలోచనలు చేసి పరిష్కార మార్గాలు కనిపెట్టారు.

వరి, జొన్న మున్నగు పంటలు పెచ్చు రాలుబడి విత్తనాల సాగును ప్రోత్సహించ దలచాము. రాబి, ఖరీఫ్ పంటలు చెరినగముగా వుండేట్లు చూడాలనుకుంటున్నాము. ఖరీఫ్ పంట స్థిరముగా వుండటం లేదు. అంతకన్నా రెండో పంట స్థిరముగా వుంటోంది. ఇపుడు మామూలుగా ఖరీఫ్ పంట పెచ్చు. ఇకముందు క్రమంగా వెరి సగం అయ్యేట్లు చూడాలని తలపెట్టాము.

ఈ ఏడాది ఆహార ధాన్యాలు ఒకటిన్నర మిలియన్లు వృద్ధి చేయ పథకాలు వేశాము.

ఇక్కడ శ్రీ శాస్త్రి, శ్రీ రామకృష్ణయ్య నేనూ పరిశోధకులు వర్సి వ్యవసాయశాఖ డైరెక్టరుతో పంటల లక్షణాలు, పెచ్చు రాలుబడి నరిపంగడాలు, ఇతర ధాన్యాల గూర్చి మాట్లాడారు. ఏ విధంగా నైనా మనము పంటలు పెంచుకోవాలి.

రెండవ పంట డెల్టాలో మామూలు కన్నా ఒక నెల ముందు ప్రారంభించాలి. ఈ విషయాన్ని గురించి రైతులకు బాగా నచ్చజెప్పాలి. మేము ఈ పథకాలకు చాలావరకు భారీగా సహాయం చేస్తామని చెప్పాము. ముఖ్యముగా వెంటనే ఇక్కడ బాపులు త్రవ్వవచ్చు.

డెల్టా ప్రాంతాలలో తడి వున్న చోట భూగర్భ జలాలు వున్న చోట బావులు త్రవ్వి తక్షణ ఫలితాలు వచ్చేట్లు చేయవచ్చు. మా సహాయము దీర్ఘకాలికము కాదు. ఈ పంటకు వచ్చే పంటకు తోడ్పడి రైతుకు ఉపాధి కల్పించేది, నీరు యిచ్చేది, పంటయిచ్చేది

ఈ వ్యవహారములో మీ యింజనీరింగు శాఖ శక్తి సామర్థ్యాలకు ఒక పరీక్ష, మేము ఈ పథకాలు బాగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. ఇక్కడ వరి, జొన్న గాక వాతావరణము వున్న చోట్ల గోధుమను కూడా పండించవచ్చు. ఈ విషయములో సహాయము చేయడము, అధికార లాంచనాలు మామూలుగా చెప్పే రెడ్ టేప్ జాగులు లేకుండా వుంటేనే పథకాల అమలుకు ద్రవ్యాన్ని మంజూరు చేస్తాము.

అయితే కొన్ని చోట్ల భూగర్భ జలాన్వేషణ శాఖ నీరు వున్న దన్న చోట్లనే పనికి పూనుకోవాలి.

రాయలసీమలో ఎంత లోతు త్రవ్వినా రాళ్లు తప్ప పూటగాని, జల గాని ఎక్కడనుంచి వస్తుంది. పూట వున్నదని కేంద్ర ప్రదేశాలు గాక పోయినా స్థానిక ప్రదేశాలైనా అంగీకరించాలి. అలాగే ఎత్తి పోత సాగుపథకాలు అమలు చేసి సస్యరక్షణ చేయవచ్చు. పుష్పవేలను రక్షించడము కూడా మా విధి. విద్యుచ్ఛక్తితో గాని, డీసెల్ ఇంజన్లతో గాని నీరు తోడి పంటలు రక్షించే పథకాలకు సహాయం చేస్తామన్నాము.

ధరల పరిస్థితి

మరొక వంక ధరలను అదుపులోకి తేవడానికి అవసరమైన కృషి చేస్తున్నాము. ఇందులో ప్రజల సహకారం అవసరం. వాడకందారులకు సరిఅయిన ధరలకు ఆహార ధాన్యాలు లభించడానికి సౌకర్యాలు చేస్తున్నాము. ఇప్పుడు ఈ రాష్ట్రంలో తొమ్మిది వేల సరసధర దుకాణాలు వున్నాయి. అవసరమైన చోట వాటిని పెంచి నిరంతరం వాటికి సరఫరా సరిగా జరిగేటట్లు చూస్తాము. గోధుమలు, గోధుమ పిండి కూడా ఇస్తాము. ప్రతి వెల నరుకు సరిగా అందేట్లు చూస్తాము.

వచ్చే మూడు మాసాలు కష్టకాలము. ఒక నెల కన్నా మరొకనెల హెచ్చు ధాన్యము వచ్చే పథకము వేశాము.

జులై నెల ఆరంభములో ఆహార సంస్థ వారి వద్ద నిల్వలు 95 లక్షల టన్నుల దాకా వున్నవి. అందువల్ల ఈ ఏడాదికి ఎలాంటి భయము లేదు. ఇతర దేశములో బాటు ఆంధ్రప్రదేశ్ పూచి మాకు వున్నది. మీది మిగులు రాష్ట్రము గనుక భయపడవలసిన పని లేదు."

కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి శ్రీ జెహల్ మంత్రి చేసిన ప్రకటనను వివరిస్తూ ఈ ఏడు క్రిందటి యేడాది పంట తింటాము గనుక భయము లేదని, దేశము స్వశక్తి పైన నిలబడటానికే యత్నము చేయాలని చెప్పారు.

వచ్చే యేడాదికి సిద్ధం గావడానికే సద్యో ఫలితాలు యిచ్చే పథకాలకు కేంద్రము పెద్ద యెత్తున దేశమంతటా సహాయపడదలచిన దన్నారు. ప్రజలు ఆందోళన పడవలసిన అవసరం లేదని చెప్పారు.

శ్రీ షిండే మళ్లీ మాట్లాడుతూ తాము యిచ్చిన అంచనాలు సాహసోపేతములని కొందరు విమర్శించారని, 1967 లో గోధుమ కోటి పైగా టన్నుల ఉత్పత్తి వుండగా ఇప్పుడు 260 లక్షల టన్నులు అయినప్పుడు ఈ ఏడాది కోటిన్నర టన్నులు పెంచాలని సాహస యత్నము చేస్తే భంగము ఏమి అని అడిగారు.

వెరుకు లెవీ ధర నిర్ణయములో ఆంధ్రకు అన్యాయము జరిగినదన్న ప్రశ్నకు మంత్రి, కార్యదర్శిని చూపించారు. ధర నిర్ణయసంఘం వారి సిఫారసును కళ్లు మూసుకు తాము ఆమోదించామని అది కొందరకు, లాభము, కొందరకు నష్టముగా వచ్చునని లాభము వచ్చిన వారు మాట్లాడలేదన్నారు.

లాభము రానివారు తిట్లు విసిరారని రెంటికి సిద్ధముగా వుండవలసిందేనని కార్యదర్శి శ్రీ జెహల్ చెప్పారు. ఎరువుల సరఫరాలో కూడా క్రొత్త వుండదన్నారు.

ఉప్పును బియ్యము ఎగుమతి సందర్భంలో ఆ బియ్యము మనుషులు తినడానికి యోగ్యముగా వున్నవని ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా భావిస్తే, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఎగుమతి దిగుమతులు చేసుకోవచ్చని తాము చెప్పామని ఆహార శాఖ కార్యదర్శి చెప్పారు.

ఇప్పుడు పెద్ద పట్టణాలలో రేషనింగు పెట్టవలసిన అవసరం కనిపించడం లేదని మంత్రి చెప్పారు.

రైళ్లలోపై తరగతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : రైలు బండ్లలో హెచ్చు తరగతులను రద్దు చేయాలన్న మీ అభిప్రాయాన్ని నెరవేర్చుతారా ? అని ఇవాళ లోక్‌సభలో ఒక సభ్యుడు రైల్వేమంత్రి శ్రీ టి. ఎ. పాయ్‌ని అడిగారు. అందుకు శ్రీ పాయ్ సమాధానం చెబుతూ, "నానాటికి పెరుగుతున్న ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించడం ఎట్లా అన్నదే సమస్య. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు కల్పించడానికి పై తరగతులు రద్దు చేయడం ఒక్కటే మార్గాంతరమే అయితే ఆ సూచనను పరిశీలించడం జరుగుతుందన్నారు.

బహుభార్యాత్వం కేంద్రచట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : దేశంలో అన్ని తెగలలోను బహు భార్యాత్వాన్ని అదుపులో వుంచడానికి కేంద్రం ఒక శాసనం చేయాలని మహారాష్ట్ర, ప్రభుత్వం చేసిన సూచనను కేంద్రం పరిశీలిస్తున్నట్టు రాజ్యసభలో ప్రకటన జరిగింది.

రక్షణబలాలకు సంబంధించి ఆగస్టు 15న తంతి తపాలాశాఖ విడుదలచేస్తున్న 20 పైసల స్టాంప్.

ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ సర్ పాల్ హాస్లక్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ఈ నెల 5 న రాష్ట్రపతిభవన్‌లో కలుసుకున్నారు. చిత్రంలో ఆస్ట్రేలియా హైకమిషనర్‌కూడా వున్నారు.

వచ్చే ఏడాది 30 లక్షల మెగావాట్ల విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం

లోక్‌సభలో డాక్టర్ కె. ఎల్. రావు హెచ్చరిక: 4 వ ప్రణాళిక ఉత్పత్తి లక్ష్యం సాధించనందుకు సభ్యుల ఆందోళన

1973-74 లో ఇరవై లేక ముప్పై లక్షల మెగావాట్ల మేరకు తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంకావలసి ఉంటుందని నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. కె. ఎల్. రావు నేడు హెచ్చరిక చేశారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 8 :

కేరళలోని ఇడిక్కి ప్రాజెక్టు మద్రాసు లోని కల్పాకం ప్రాజెక్టువంటి పెద్ద ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత ఈ కొరతకు కొంత వరకు అధిగమించ వచ్చునని కూడా ఆయన లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

దేశ వ్యాప్తంగా నిరంతరాయంగా విద్యుత్ కొరత కానసాగుతూండటం పట్ల సభలో అన్ని వర్గాల వారు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ, ఈ పరిస్థితిని చక్కబరచేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.

సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ దీనిని చాలా ముఖ్యమైన విషయంగా పరిగణిస్తూ, ప్రశ్నోత్తరాలసమయంలో మొదటి 25 నిమిషాల సేపు దీనిపై అనుబంధ ప్రశ్నలకు అనుమతించారు.

శ్రీ జోతిర్మయిబాసు అడిగిన ప్రశ్నకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ నాలుగవ ప్రణాళికాంతానికి 2 కోట్ల 30 లక్షల మెగావాట్లు విద్యుదుత్పత్తికి ఏర్పాట్లు చేయాలని లక్ష్య నిర్ణయం జరుగగా కోటి 70 లక్షల మెగావాట్లు విద్యుదుత్పత్తికి మాత్రమే ఏర్పాట్లు పూర్తికాగల అవకాశాలు ఇప్పుడు అవుపిస్తున్నాయనీ, 2 కోట్ల 30 లక్షల మెగావాట్ల విద్యుదుత్పత్తికి ఏర్పాట్లు జరిగినా, ఇంకా కొంత లోటు ఉండేదనీ చెప్పారు.

అసలు ప్రశ్నలకు డా. రావు సమాధానం చెబుతూ, సరఫరా కంటే గిరాకీ ఎక్కువగా ఉండటం, విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్వహణ సామర్థ్యం తక్కువగా ఉండటం విద్యుత్ కొరతకు ప్రధాన కారణాలని తెల్పారు.

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో విద్యుదుత్పత్తి సదుపాయాలను సుమారు నాలుగు కోట్ల మెగావాట్ల మేరకు వృద్ధి పరచేందుకు పథకాలు తయారు అవుతున్నాయనీ, అయితే సాంకేతిక సిబ్బంది అనుభవం గడించినప్పుడు మాత్రమే నిర్వహణ సామర్థ్యం మెరుగుపడుతుందనీ ఆయన చెప్పారు. డి. వి. సి. లోనూ, వైజాగ్‌లోనూ సాంకేతిక సిబ్బందికి ప్రభుత్వం శిక్షణ ఇస్తున్నదనీ, ఇలాంటి శిక్షణ ఇచ్చేందుకు మరికొన్ని శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలని సంకల్పించారనీ ఆయన వివరించారు.

అంతర్రాష్ట్ర గ్రిడ్‌లు పూర్తికాకపోవడమే విద్యుత్ కొరతకు కారణమా? అని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా అడిగారు.

డా. రావు ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, దేశవ్యాప్తంగా అంతర్రాష్ట్ర గ్రిడ్‌లు ఉన్నవనీ, గత కొన్ని మాసాలలో మైసూరు నుంచి గుజరాత్ వంటి సుదూర ప్రాంతాలకు, కేరళ నుంచి మధ్యప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా అయిందనీ తెల్పారు. రిజర్వాయర్ల నీటి మట్టం తగ్గిన దరిమిలా మాచ్‌ఖండ్, హిరాకుడ్, డి. వి. సి. లలో విద్యుదుత్పత్తి తగ్గిపోవడంచేత ఇలాంటి జరిగిలు తూర్పు ప్రాంతంతో సాధ్యం కాలేదనీ, డి. వి. సి.లో ఇప్పుడు నిర్మాణంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు పూర్తి అయినమీదట తూర్పుప్రాంతంలో పరిస్థితి మెరుగుపడగలదని భావిస్తున్నామని కూడా మంత్రి చెప్పారు.

శ్రీ సురేంద్ర మొహంతి అడిగిన ఒక ప్రశ్నకు డా. రావు ప్రత్యుత్తరమిస్తూ ప్రభుత్వరంగంలోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం కొన్ని యంత్రాలను సకాలంలో అందజేయక పోవడంవల్ల కొన్ని ప్రాజెక్టులు విద్యుదుత్పత్తిని ప్రారంభించడంలో జాప్యం జరిగిందనీ, అయితే ఇప్పుడు ఇబ్బందులు తీరుతున్నాయనీ వివరించారు.

—:o:—

రాజమండ్రి జైల్లో కైదీల నిరసనదీక్ష

హైదరాబాదు, ఆగస్టు 8: రాజమండ్రి సెంట్రల్ జైలులోని రాజకీయ ఖైదీలు అదనపు లబ్బరం తగిన వైద్య సౌకర్యాలు కలుగజేయాలని ఈ నెల 4 నుంచి నిరాహార దీక్ష కొనసాగిస్తున్నట్లు ఇక్కడికి చేరిన లభించిన వర్తమానం ప్రకారం తెలుస్తున్నది.

ఈ దీక్షకు శ్రీయుతులు ఎం. శంకర్ రెడ్డి, టి. రామారెడ్డి, సుబ్బారావు గారు నాయకత్వం వహిస్తున్నారు. ఈ దీక్షలో ఎంత మంది ఖైదీలు పాల్గొంటున్నారో వగైరా వివరాలు ఈ అధికారిక వర్తమానంలో లేవు.

బంగారం ధర పెరుగుదల ఫలితాలు

రాజ్యసభలో మంత్రి శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : బంగారం ధరలలో ఈ మధ్య కానవస్తున్న దోరణుల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థమీద వుండబోదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ రాజ్యసభలో శ్రీ సీతారాంకేసరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విదేశాలలో స్వేచ్ఛావిపణిలో బంగారంధరల మార్పులవల్ల భారతదేశపు బంగారం రిజర్వుల మీద ఎలాంటి ప్రభావం వుండదని కూడా ఆయన అన్నారు. పోతే దేశంలో బంగారంధర పెరుగుదలవల్ల, ఇతరత్రా సరుకులు —సర్రీసుల ధరలుకూడా పెరగగల అవకాశం వుండవచ్చు పోవచ్చునని కూడా వివరించారు.

—:o:—

గుండెకు బలాన్నిచ్చే కొత్తరకం పండు

బెంగుళూరు, ఆగస్టు 8 : "సప్పోటా ఫ్రూట్" అనే పేరుగల కొత్తరకం పండు త్వరలో దేశంలో విక్రయించబడనున్నది. లేపిక్కడ ప్రారంభమవుతున్న ఫలపుష్ప ప్రదర్శనలో ఈ పండు తొలిసారిగా ప్రదర్శించబడనున్నది.

మన దేశంలో పండించే నిమిత్తం కొన్ని సంవత్సరాల క్రిందట ఈ పండు మొక్కను హవాయ్‌నుంచి దిగుమతి చేయడం జరిగింది. ఈ పండు రసంలో 'ఎ' విటమిన్ పుష్కలంగా వుంటుందని, గుండెకు బలం చేస్తుందని చెప్పబడుతున్నది. రసం చాలా రుచిగా వున్నదని మైసూరు వ్యవసాయ మంత్రి నే డిక్కడ చెప్పారు.

ఈ పండ్లను పండించడానికి మైసూరు రాష్ట్ర వాతావరణం చక్కగా సరిపోతుంది. పెద్దఎత్తున పండిస్తే, దానివలన చెట్టు కొద్దగ్గంతగా విదేశీ మారకం ఆర్జించవచ్చు. ఒక్కొక్కచెట్టు వెయ్యి పండ్లదాకా కాస్తుంది.

రు. 10 వేలు విలువగల విదేశీ సిగరెట్లు స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 8 : ఇంగ్లాండ్‌లో తయారైన రు. 10 వేలు విలువగల సిగరెట్లను విన్న ఇక్కడ నాంపల్లి ప్రాంతంలో ఒక కారులోనుంచి సెంట్రల్ ఎక్సైజు శాఖ హైదరాబాద్ యూనిట్ అధికార్లు స్వాధీనపరచుకున్నారు.

హైదరాబాద్‌లో జనసంఘ్ ప్రదర్శన

సిమ్లా ఒప్పందానికి నిరసన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 8 : భారత్, పాకిస్తాన్ మధ్య సిమ్లాలో జరిగిన ఒప్పందానికి నిరసన తెలియజేస్తూ ఇవాళ ఇక్కడ రాజభవన్ సమీపంలో మోక్షగుండంవిశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద 30 మంది జనసంఘం కార్యకర్తల ప్రదర్శనలు జరిపారు. ప్రదర్శకులకు నగర జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. రామస్వామి నాయకత్వం వహించారు.

జనసంఘం కార్యకర్తలు రాజభవన్‌వద్దకు వెళ్లడానికి ప్రయత్నించగా ఆరంభమొదట్లోనే వారిని పోలీసులు విశ్వేశ్వరయ్య విగ్రహంవద్ద నిలిపివేశారు. ని షేధపు టుత్తర్వులు ఉల్లంఘించిన వేరానికి జనసంఘం కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 13 వ తేదీవరకు సిమ్లా ఒప్పందానికి నిరసనగా ప్రదర్శనలు జరపాలని జనసంఘం నిర్ణయించింది.



"ఏ వీ...ఎ క్కడా?"

గోదావరిపై పెద్ద రిజర్వాయర్ నిర్మాణానికి కేంద్రం షరతు

లోక్‌సభలో డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : గోదావరి నదిపై పెద్ద రిజర్వాయరు నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని అయినా కేంద్రం పరిశీలించడానికి గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి నియమించిన ట్రిబ్యునల్ అవార్డు కోసం వేచి వుండాలని నేడు లోక్‌సభలో ఇరిగేషన్—విద్యుత్ శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటించారు.

శ్రీ వై. ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి డాక్టర్ రావు సమాధానమిస్తూ గోదావరికి పెద్ద రిజర్వాయర్ నిర్మాణం చేయాలని కేంద్రాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఇటీవల ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం కేంద్రానికి చేరిందన్నారు.

అయితే విశాఖపట్నం, శ్రీకాకుళం, జిల్లా ప్రాంతాల్లో ఇరిగేషన్ వసతులకు సంబంధించిన ఏ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపించలేదని కూడా వివరించారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి ప్రశ్నకు మంత్రి డాక్టర్ రావు సమాధానమిస్తూ 62.5 మెగావాట్ల రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ గత జూన్‌లో మెకానికల్ టెస్ట్ కరెక్టర్‌ను లోతుగా ఉన్న ఉక్కు పట్టం పని చేయునందున మూత పడిందన్నారు. దీనిని సరి చేయడానికి ఆ విభాగపు కంట్రాక్టర్లు పని చేస్తున్నారని, త్వరలోనే ఈ విభాగపు సర్వీసు పునః ప్రారంభం కాగలదని చెప్పారు. థర్మల్ స్టేషన్‌లను పరిశీలించి, అవసరమైన మార్పులు సూచించడానికి నిపుణులతో ఒక సంఘాలను బృందాన్ని నియమించాలని కేంద్రం యోచిస్తున్నదని కూడా వివరించారు.

కేంద్ర రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ఆదివారంనాడు తాంబరంవద్ద వైమానికదళ స్థావరంలో హిందూస్తాన్ ఎయిరో నాటిక్స్ లిమిటెడ్‌వారు తయారుచేసిన శిక్షణలు ఉపయోగించే జెట్‌విమానం 'కిరణ్'ను పరీక్షించారు.

ఓమ్
పరిమితి లేనిది ఏది?
ఏది చేయాలన్నా మన పూహకందని నిష్ఠయాలే మన మంచు ఉన్నప్పుడు అతి స్పష్టమైన అవాస్తవిక బాధల సహితం అదుపులోనికి తెచ్చునది ఆ భగవానుడొక్కడే మనకు శరణ్యము. భగవద్భక్తితో ఈ సృష్టినే పవిత్రస్థానంగానూ చేసిన మహనీయులెందరో గురువు, వారి అడుగు జాడలే మనకు నేడు మార్గదర్శకములు. భగవదారాధన కైంకర్యమునకు 'అంబికా దర్బార్ బత్తి' ఎంతో ముఖ్యము. అంబికా దర్బార్ బత్తి పరిమళము భగవంతుని పూజ జరుపునప్పుడు భక్తుల మనస్సు చెదరినీయక ధ్యాన దృష్టి కీ మిక్కిలి తోడ్పడును.
AMBICA DURBAR BATHI
Manufacturers AMBICA CHEMICAL PRODUCTS (REGD.) VIJAYAWADA
అంబికా దర్బార్ బత్తి తయారు చేయువారు:
అంబికా కెమికల్ ప్రొడక్ట్స్ (రిజి.)
పసరు పేటు - విజయవాడ

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 14/1972

ఈ క్రింద వివరించిన పనికి 28—8—1972 సా. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడును.

వ. నెం	పనిపేరు	సుమారు విలువ	ధరావతు
1.	కాజీపేట వద్ద టైపు II సింగిల్ క్వార్టర్ సిబ్బంది నివాస గృహములు 72 యూనిట్లు నిర్మాణము.	రు. 7,25,000	రు. 17,000

ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమునుండి లేక డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌వారి కార్యాలయంనుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారముల ఖరీదు సెట్టుకి రు.10—00 వంతున చెల్లించి స్వయంగా 26—8—1972 సా. 3 గంటల వరకును, రు 12—00లు వంతున చెల్లించి 21—8—1972వరకు పోస్టుద్వారాను పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదును చీఫ్ క్యాషియర్, దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్, డివిజనల్ హెడ్‌క్వార్టర్స్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్, సోలాపూర్, విజయవాడ మరియు హుబ్లీవార్లకు లేదా దక్షిణ మధ్యరైల్వేకు చెందిన ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి రసీదును టెండరు ఫారములకొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చవలెను.

ఈ ఆఫీసులో సరాసరి ఎట్టి చెల్లింపులు ఆమోదించరు. ఈ డబ్బు తిరిగి యివ్వబడును. ధరావతు డబ్బును 28—8—1972 తేది సా. 2 గంటలలోపు చెల్లించవలెను. టెండర్లు 28—8—72 తేది సా. 3—30 గంటలకు తెరువబడును.

చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్)
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్.

Pub 191/72—73

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు. (స్కీం నెం.203 ఆఫ్ 72)

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల చట్టంలోని నిబంధనలలోని 315వ నిబంధన)

సమర్థవంతమైన, చౌకైనంతగా, పొదుపుగా, సక్రమ నిర్వహణతో కూడిన రోడ్డురవాణా సర్వీసుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది షెడ్యూలులో గల ప్రాంతము/మార్గములలో రోడ్డురవాణా సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసియున్నదని రాష్ట్రరవాణా సంస్థ అభిప్రాయములో నున్నది.

ఈ మేరకు రాష్ట్రరవాణాసంస్థ ఒక పథకమును, రూపొందించి, సదరు పథకమును 1939 మోటారువాహనముల చట్టం, సెక్షన్ 68—సి క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు

1. ఉద్దేశించిన పథకమునకు సంబంధించిన ప్రాంతము లేక మార్గము. — గుంటూరు—తుళ్ళూరు, గుంటూరు—పెద్దపరిమి, గుంటూరు—తాడికొండ

షెడ్యూలు—II

1.	మార్గం (బయలుదేరు స్థలం గమ్యస్థానము మార్గమధ్యములో గల ముఖ్య స్టేషన్లు, మార్గం దూరం)	1. గుంటూరు నుండి తుళ్ళూరువయా తాడికొండ, పెదపరిమి (30కి.మీ) 2. గుంటూరు నుండి పెద్దపరిమి వయా తాడికొండ (26 కి.మీ) గుంటూరు నుండి తాడికొండ, వయా లాం (17 కి.మీ)		
2.	ప్రాంతము (మార్గముల పేర్లు,బయలుదేరు స్థలములు, గమ్యస్థానములు, మార్గంలో గల ముఖ్య స్టేషన్లు,మార్గం దూరం)			
3.	టవున్ సర్వీసా లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూనా.	మఫిషియల్ సర్వీసు (స్టేజి క్యారేజ్)		
4.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక మరియొక విధంగా మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ నడుపదలచిన గరిష్ఠ, కనిష్ఠ బస్సుల సంఖ్య.	ఈ క్రింది నోట్‌లో తెలిపిన పరిమితికి తప్ప ఇతర వ్యక్తులనుపూర్తిగా మినహాయించి ఈ క్రింది సంఖ్యలోబస్సులునడుపదలచియున్నది.		
	(ఎ) గరిష్ఠ సంఖ్య	9 బస్సులు		
	(బి) కనిష్ఠ సంఖ్య . . .	3 బస్సులు		
	(సి) నమూనా . .	నెబూసు		
	(డి) కెపాసిటి . . .	31 నుండి 51 సీటింగ్ కెపాసిటి		
5.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక సరియైన విధంగా మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన గరిష్ఠ, కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	ఈ క్రింది నోట్‌లోని పరిమితికి మినహాయించి, ఈ క్రిందపేర్కొన్న గరిష్ఠ కనిష్ఠ సంఖ్యలో ట్రిప్పులు నడుపదలచియున్నది.		
		గుంటూరు తుళ్ళూరు	గుంటూరు పెద్దపరిమి	గుంటూరు తాడికొండ
	(ఎ) రవుండ్ ట్రిప్పులు గరిష్ఠ సంఖ్య	16	16	24
	(బి) రవుండ్ ట్రిప్పులు కనిష్ఠ సంఖ్య	4	4	8
6.	సర్వీసు సక్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచదలచిన బస్సుల సంఖ్య.	సాధారణ సర్వీసుల నిర్వహణకు అవసరమయ్యే బస్సుల సంఖ్యలో12½ శాతంను రిజర్వులో ఉంచబడును.		
7.	బస్సుల నిల్వుటకు, మెయింటనెన్సుకు, రిపేర్లకు గల ఏర్పాట్లు.	ప్రస్తుతం ఉన్న డిపోలు మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ క్రొత్తగా నిర్మించే డిపోలో బస్సులు నిల్వుటకు, మెయింటనెన్సుకు, రిపేర్లకు ఏర్పాట్లు ఉండగలవు.		
8.	ప్రయాణికులకు చేయదలచిన వసతులు, సౌకర్యములు	ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్లు, వేసైడ్ షెల్టర్లు నిర్మించే ఉద్దేశ్యముగలదు.మరియు వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాటు చేయబడును.		
9.	స్టాండ్సు, హాల్టులందు బస్సుల రాకపోకలు తెలిపే బోర్డులు ఉంచే ఏర్పాట్లు.	ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్లు నిర్మించే ప్రదేశములలో స్టైల్ టేబుల్ బోర్డులు ఏర్పాటు చేయబడును.		
10.	ప్రయాణికులలో పాటు సరకులను కూడ అనుమతించెదరా ?	ప్రయాణికులు, వారి స్వంత లగేజితోపాటు వార్తాపత్రికలపార్సెల్లు, మనుష్యులు వెంటరానటు వంటి పార్సెల్లు, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును.		
11.	రాష్ట్ర రవాణా సంస్థ యివ్వదలచిన యితర సమాచారము.			

(సం.) కె. వి. యస్. సూర్యనారాయణ,
హోదా : జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

స్టేషన్ : ముషీరాబాద్,
హైదరాబాద్—20.
తేది 26—7—72

నోట్ : ఉద్దేశించిన మార్గంలోగాని లేక లోగడ ప్రకటించిన మార్గములలోగాని 8 కిలోమీటరుకు మించనటువంటి మఫిషియల్ లేక టవున్ సర్వీసులకు స్టేజిక్యారేజి పర్మిట్లు కగియున్న వారికి, మరియు యితర రాష్ట్ర రవాణా సంస్థలకు ఈ పథకము వర్తించదు.

ఆహార రంగంలో ప్రస్తుత ఇబ్బందుల దృష్ట్యా అవాంతర నిల్వుల విడుదల

కేంద్ర మంత్రివర్గ నిర్ణయం : రాష్ట్రాలలో దుర్భిక్ష నివారణకు, వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు సత్వర చర్యలు తీసుకోవాలని సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 8:

ఆహారరంగంలో ప్రస్తుత ఇబ్బందులను ఎదుర్కొనేందుకు అవాంతర నిల్వల నుంచి సహేతుకమైన పద్ధతిలో ఆహార ధాన్యాలను విడుదల చేయడానికి, వ్యవసాయోత్పత్తి పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

కేంద్ర మంత్రివర్గం నిన్న ఇక్కడ సమావేశమై వివిధ రాష్ట్రాలలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితిని గురించి, ధరల పరిస్థితిని గురించి సమీక్షించింది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ, ప్రణాళికా సంఘం కలసి రూపొందించిన నివేదికల ఆధారంగా మంత్రివర్గం ఈ సమస్యపై చర్చించింది.

అవాంతర నిల్వలు ఏ పరిస్థితిలో వినియోగించడం కోసం ఉద్దేశింపబడినవో ఆ పోరరంగంలో ఇప్పుడు ఆ పరిస్థితి ఏర్పడినట్లు వ్యవసాయమంత్రిత్వ శాఖ పేర్కొన్నది.అయితే ఉత్పత్తి పై దుర్భిక్ష పరిస్థితి ప్రభావం ఎంతమేరకు వుండేది వచ్చే అక్టోబర్—నవంబర్ వంటకాలానికి గాని తెలియదు.

అయితే ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వవున్న 95 లక్షల టన్నుల ఆహార ధాన్యాలకారణంగాను, సామాన్య ప్రజలకు తోడ్పడే విధంగా విస్తృతమైన, పటిష్ఠమైన పంపిణీ యంత్రాంగం కారణంగాను అందోళన చెందవలసిన ఆవశ్యకత ఎంతమాత్రం లేదని భావించబడింది.

గరిష్ఠ ఫలితాలు లభించే రీతిలో అవాంతర నిల్వల పంపిణీ జరగడానికి అవి సంఘ వ్యతిరేక శక్తుల చేతులలో పడకుండా చూడడానికి ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకున్నది.

ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాలు అవి పునస్కరించుకుని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆహార సంస్థకు అవాంతర నిల్వల విడుదల విషయమై ఉత్తర్వు జారీ చేశారు.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఇవి: కేంద్ర రంగంనుంచి విడుదల చేసే ఆహార ధాన్యాన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పంపిణీ వ్యవస్థల ద్వారా మాత్రమే పంపిణీ చేయాలి.

చౌకదుకాణాల ద్వారా పప్పులు చేయడానికి గోధుమ, గోధుమ ఉత్పత్తుల ప్రాసెసింగ్ కోసం పిండిమరలకు సప్లయి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం కోటాలు నిర్ణయించి ఇవ్వాలి.

బహిరంగ మార్కెట్‌లో గాని, విక్రయ కేంద్రాల ద్వారా గాని ఆహార ధాన్యాల విక్రయం పప్పులకు భారత ఆహార సంస్థ వెంటనే నిలిపి వేయాలి.

ఆహార సంస్థ వద్ద గల ముతక ఆహారధాన్యాల నిల్వలన్నింటిని చౌకదుకాణాల ద్వారా పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వాలకు విక్రయించేందుకు తేటాయింపు చేయాలి. స్థానిక ప్రజల ముతక ధాన్యాలు వాడే అలవాటు గల ప్రాంతాలలో వినియోగానికి మాత్రమే ఆ నిల్వలు విడుదల చేయాలి.

ఆహార సంస్థ వద్ద గల కాయ ధాన్యాల నిల్వలు కొన్నింటిని చౌక దుకాణాల ద్వారా విక్రయానికి రాష్ట్ర ప్రభుత్వాలకు సత్వరమే విడుదల చేయాలి.

పిండినిల్వల నుంచి గోధుమ ఉత్పత్తుల పంపిణీపై కంట్రోలు నిర్మించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీచేయాలని చౌక దుకాణాల ద్వారా వాటిని పంపిణీ చేయాలి. ఎక్కువగా వాటిని వినియోగించే వినియోగదార్లకు పరిమిత్లు లేక కోటాలద్వారా పంపిణీ చేయాలి.

ఈ మంత్రివర్గ సమావేశానంతరం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను గురించి చర్చించేందుకు వివిధ రాష్ట్రాలలో పర్యటన జరపడానికి అయిదుగురు సీనియర్ అధికారులను నియమించింది.

ఆదివారం కార్యదర్శి శ్రీ ఎం. ఎ. స్వీర్వి ఉత్తరప్రదేశ్, శ్రీ కె. జె. నాయుడు పశ్చిమ బెంగాల్ ఇతర తూర్పురాష్ట్రాలు పర్యటిస్తారు. శ్రీ ఎం. రాబ్ అతన్‌షానయ్యా మైసూరు, ఆంధ్రప్రదేశ్, శ్రీ ఎ. ఎస్. చెల్లా బీహార్, శ్రీ బి.బి. పోద్దార్ రాజస్థాన్, హర్యానా, శ్రీ పి. ఎస్. అప్పు గుజరాత్, మహారాష్ట్రలలోను పర్యటిస్తారు.

శనివారం లేక ఆదివారోజుల్లో తమ నివేదికను సమర్పించవలసిందిగా ఈ అధికారులను కోరడం జరిగింది.

రాష్ట్రాలలో దుర్భిక్షంవల్ల ఎంతనష్టం సంభవించినది పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఏమి చర్యలు తీసుకోవాలి అన్న విషయమై తన స్వంత విభాగాల ద్వారా కేంద్రం సత్వరమే మదింపు చేస్తుంది.

ఉత్పత్తి రంగంలో లభ్యమైన నీటి వనరు అన్నింటి వినియోగం ద్వారా ఖరీఫ్ పంట రక్షణకు ఖరీఫ్ పంటలో ఏదైనా కొరత ఏర్పడితే రాబి పంటలో దానిని భర్తీ చేయడానికి చర్యల విషయమై గల పథకాలను గురించి వ్యవసాయశాఖ కేంద్రమంత్రి వర్గానికి వివరించినట్లు తెలుస్తుంది.

ఎరువుల డిపోలకు వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని హెచ్చరిక

కల్తీల నిరోధానికి, సక్రమ ధరకు అమ్మకాలకు చర్యలు

విజయవాడ, ఆగస్టు 8: రసాయనిక ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల మేరకు అమ్మని పక్షంలో వ్యవసాయ శాఖ వారు స్వయంగా దగ్గిర వుండి ఆ రేట్లకు అమ్మించగలరని ఎరువుల డిపోల వారిపై కటిన చర్యలు తీసుకోగలరని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కాకానివెంకట రత్నం హెచ్చరించారు. తాము నేడు తెనాలి, గుంటూరులలో రసాయనిక ఎరువులవ్యాపారులను కలసి యీ విషయం పట్టుదల చేశామని ఆయన అన్నట్లు నిన్నిక్కడ పత్రికా ప్రతినిధులకు శ్రీ కాకాని తెలియజేశారు.

అదే విధంగా ఎరువుల కల్తీ నిరోధానికి కూడా గట్టి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, కల్తీ వున్న ఎరువు ఏదైనా మన్ను దొరికితే చాలు, వెంటనే హైదరాబాద్ లేబరేటరికి పంపి పరీక్ష చేయించగలమని శ్రీ కాకాని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు గాక యితరత్రా బ్లాకులు ఎరువుల అమ్ముతున్నారన్న అనుమానం గల డిపోలపై 5 వ తేదీనాడు విజయవాడ బందరు, చల్లపల్లి, పుయ్యూరు లలో దాడులు, చేశారు.

పంప్ సెట్లకు విద్యుత్ సప్లయిలో ప్రాధాన్యం

విద్యుత్‌బోర్డులకు కేంద్రం విజ్ఞప్తి : సినిమా హాళ్లకు, వాణిజ్యప్రకటనలకు కోతవిధించేయోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : విద్యుచ్ఛక్తిని పొదుపు చేసే గొట్టపు బావులకు వ్యవసాయానికి వినియోగించే పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి నిరంతరాయంగా సప్లయి చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖా మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డులకు సలహా ఇచ్చింది.

సినిమా హాళ్లకు, వాణిజ్య ప్రకటనలకు అలంకరణాలకు విద్యుత్ సప్లయి తగ్గించవలసిందిగా ఈ మంత్రిత్వ శాఖ సూచించింది.

దేశంలోని చెక్కు ప్రాంతాల్లో వెలకొన్న దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాల ఉత్పత్తికి బావులనుంచి నీరు తోడడానికి వీలుగా పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరాలో మాత్రం కోత విధించరాదని విద్యుత్ బోర్డులను మంత్రిత్వశాఖ కోరింది.

గొట్టపుబావులకు విద్యుత్ సప్లయికి అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

చక్కెర ధరలపై ప్రభుత్వం అదుపు

రాజమండ్రిలో మిఠాయి వర్తక సంఘం ఊరేగింపు

రాజమండ్రి ఆగస్టు 8 : ఎక్కువగా పెద్ద ఎత్తున వినియోగించే పంచదార వాడకం దారులకు కంట్రోలు ధరకు చక్కెర సప్లయి చేయాలని రాజమండ్రి మిఠాయి వర్తక సంఘంవారు, టీ దుకాణాల సంఘం వారు, చలువపానీయాల దుకాణాల సంఘంవారు ఒక వినతి పత్రంలో పేర్కొన్నారు.

హోటల్సు యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. అప్పారావు సింధి మిఠాయి దుకాణాల సంఘం అధ్యక్షుడు శ్రీ దయారామ్ రాధారామ్, రాజమండ్రి టీ దుకాణాల సంఘం అధ్యక్షులు శ్రీ వీరా వెంకట్రావు, స్వీట్‌క్యాండీ వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. కామయ్య కూల్‌డ్రింక్స్ దుకాణాల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. పెరుమాల్లు పంచదార ధరలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నేడు తంతి పంపారు. సంఘ సభ్యులతో మమవనంగా వూరేగింపు జరిపారు.

పంచదార ధరలపై అదుపు ఉండాలని కోరుతూ సల్లబ్యాడ్జీలు ధరించి సంఘ సభ్యులు ప్రదర్శనలో పాల్గొన్నారు. మామూలు మార్కెట్‌లో పంచదార చాల గిరాకీగా ఉందని పేర్కొన్నారు.

వూరేగింపుతో సబ్ కలెక్టర్ కార్యాలయానికి వారు వెళ్లారు. అక్కడ సబ్ కలెక్టర్‌గాని, తూపిల్లారుగానిలేరు. వినతిపత్రం సమర్పించడానికి వీలువడకనారు తిరిగి వచ్చారు.

రాజమండ్రి సెంట్రల్ పొగాకు పరిశోధనా కేంద్రం

రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధనా కేంద్రాన్ని యితర చోట్లకు తరలించరాదని శ్రీ పి. వి. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమైన ఆంధ్రకేసరి యువజన సమితివారు కోరారు. (స్వ. వి)

బొంబాయి కార్పొరేషన్ ఇంజినీరింగ్ విద్యుత్ పనివారి సమ్మె

బొంబాయి, ఆగస్టు 8 : బొంబాయి నగర పాలకసంఘం అదీనంలో గల విద్యుత్ సరఫరా, రవాణా సంస్థలకు చెందిన ఇంజినీరింగు, విద్యుత్ శాఖలకు చెందిన 7500 మంది పని వారు నిన్న సాయంత్రం 5.30 గంటలనుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. 8.33 శాతం బోనస్ కావాలని చేతనవు స్కేళ్ళు పునర్వ్యవస్థీకరించాలని సిబ్బంది కోరుతున్నారు.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషను అదీనంలో గల బి. ఇ. ఎస్. పి. నుంచి అన్ని సర్వీసులు అత్యవసర సర్వీసులుగా పరిగణిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ నిషేధం ఉత్తర్వును వ్యతిరేకంగా ఈ చర్య తీసుకున్నారు.

తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహకోద్యోగి

శ్రీ ఎస్. ఎస్. వి. సుబ్రహ్మణ్యం నియామకం

హైదరాబాదు, ఆగస్టు 8 : తిరుమల — తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. వి. సుబ్రహ్మణ్యం నియమించబడ్డారు. లోగడ శ్రీ చంద్రమౌళి స్థానే నియమించబడ్డ శ్రీ గోవిందరాజన్ పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్‌గా ఉంటారు.

ఆర్థికాభివృద్ధివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు

ఉపాధి అవకాశాలను పెంపొందించాలని కేంద్రమంత్రి శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : ఆర్థికాభివృద్ధివల్ల నిరుద్యోగ సమస్య, పరిష్కారం, దారిద్ర్య నిర్మూలన జరుగ గండన్నది అబద్ధమని తేలిందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి.చవాన్ అన్నారు.

భారతదేశంలో దారిద్ర్యం మరుగుల సమస్య, నిరుద్యోగం కూడా ఈ రెండు ముడిపడి ఉన్నాయి.

ఎక్కువ ఉద్యోగావకాశాలు సమకూర్చడంలో మరుగుల పరిష్కారం లభ్యం కాగలదని శ్రీ చవాన్ అన్నారు. ప్రత్యేకమైన శిక్షణల నిచ్చి విద్యావంతులయిన నిరుద్యోగులను ఉత్పత్తికి దోహదం చేసే కార్యక్రమాలకు వినియోగించవచ్చునన్నారు. ఆధునిక పారిశ్రామికరంగంలో వివిధములయిన విభాగాలలో కర్తవ్య స్వీకారానికి తగు విద్యతో లగినంత మంది కార్మికులకు ప్రత్యేక శిక్షణ యిచ్చి వారికి ఉద్యోగావకాశాలు చూపాలన్నారు.

ఉద్యోగాల సృష్టించడానికి ప్రభుత్వం వారు, అంతర్జాతీయ కార్మిక కార్యాలయం వారు ఏర్పాటు చేసిన గోష్ఠివారు చేసిన కొన్ని ఆర్థిక ప్రతిపాదనలతో శ్రీ చవాన్ ఏకీభవించినట్లు గోచరించలేదు.

వేతనపు బిల్లులతోగాని, ఉన్న కార్మికుల సంఖ్యతోగాని సంబంధం ఉండే విధంగా పన్నుల పరపతి సౌకర్యం ఉండాలని పరిశీలక సంఘం సిఫారసు చేసింది. ఉద్యోగావకాశాలు పెరగాలనే దృష్ట్యా ఈ సిఫారసులు చేసింది. బడింది.

ఆకలిచావులు సంభవించలేదు

కేంద్రప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : ఆకలి చావులు సంభవించలేదు ఏ రాష్ట్ర ప్రభుత్వం తెలియపరచలేదని కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆకలి చావులు సంభవించకుండా అవార్ధాన్యాల పంపిణీ కార్యక్రమాన్ని ఉన్న ఆహార నిల్వలను సరిశీలించవలసి తీసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు.

ఆకలి చావులను గూర్చి పత్రికలలో వచ్చిన వార్తలను ఏ రాష్ట్ర ప్రభుత్వం ఖండించలేదు ధృవ పరచలేదని చెప్పారు. కొన్ని సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక కోసం ఎదురు చూస్తున్నామన్నారు.

రాజకీయ నాయకులు పేర్కొంటున్న 76 ఆకలి చావులపై దర్యాప్తు జరిపి మూడురోజులలోగా నివేదిక అందచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే ఆదేశం యిచ్చారు.

స్థానిక ప్రభుత్వ అధికారి ఎవరు తమకు ఆకలి చావు వార్త పంపలేదని ఆయన అన్నారు.

ఇద్దరు పాక్ యుద్ధ కైదీలు నేపాల్‌కు పరారీ

భారత్ దర్యాప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ఇద్దరు పాకిస్తాన్ యుద్ధ ఖయిదీలు అయిన మాసాల క్రితం మన దేశంనుంచి నేపాల్‌కు తప్పించుకుపోయారని, వీరిని నేపాల్ అధికారులు పాకిస్తాన్‌కు అప్పగించారని వచ్చిన వార్తలను వాకబుచేసి నిర్మానం పంపవలసిందిగా ఖట్మండూలోని భారత రాయబారికి ఢిల్లీనుంచిఆదేశాలు వెళ్లినవి.

కాని ఇంతవరకు ఆయన వద్దనుంచి ఎలాంటి సమాచారం అందలేదు.

ఏ యుద్ధ ఖయిదీ అయినా మరొక తటస్థ దేశంలోకి వెడితే జెనీవా ఒప్పందంలో 91 వ అధికరణం ప్రకారం వెంటనే స్వేచ్ఛ గల వ్యక్తి అవుతాడు. అందుచేత అతడి భవిష్యత్తు గురించి నిర్ణయించే అధికారం ఆ తటస్థ దేశానికే వుంటుంది.

పారిపోయిన ఇద్దరు పాక్ యుద్ధఖయిదీలను తిరిగి పంపవలసిందిగా భారత ప్రభుత్వం నేపాల్‌మహారాజవదిలినదీ వెంటనే తెలియరాలేదు.

ఖరీఫ్ పంటకు కలిగిన నష్టం రాబి పంటకాలంలో భర్తీ

కేంద్రమంత్రి షేర్‌సింగ్ ఆశాభావం: భూగర్భ జలాల వినియోగంవల్ల ఇది సాధ్యమని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : దుర్భిక్షం వల్ల ప్రస్తుతం ఖరీఫ్ పంట ఉత్పత్తిలో కలిగిన నష్టం రాబిపంట కాలంలో భర్తీ కాగలదని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షేర్‌సింగ్ నిన్న పేర్కొన్నారు.

పంప్‌సెట్ పరిశ్రమలో ఉత్పత్తిశక్తి పెరుగుదల బావుల త్రవ్వడానికి రిగ్గులు, గొట్టాల విషయంలో స్వయం సమృద్ధి పరిస్థితివల్ల తాను ఆశాభావంతో ఉన్నట్టు శ్రీ షేర్‌సింగ్ ఇక్కడ భారత సంస్థ ఉత్పత్తిదారుల సంఘం వార్షిక సమావేశంలో చెప్పారు.

ఈ రెండు అంశాల దృష్ట్యా రానున్న కొద్దిమాసాల్లో నీటిపారుదల సౌకర్యాలు సత్వరగతిని విస్తరింపబడి, రాబిపంటకు అధిక నీటిపారుదల సౌకర్యాలు కల్పించడానికి హామీ లభిస్తున్నదని ఆయన అన్నారు.

భూగర్భ జలాలను సాధ్యమయినంత ఎక్కువగా వినియోగించుకోవడమే వర్షాల వైఫల్యం వల్ల పంటలకు కలిగే నష్టం నుంచి తప్పించుకొనడానికి ఉత్తమమైన భీమా సాధనమని ఆయన అన్నారు.

భూగర్భ జలాల ద్వారా సాగులయ్యే భూమి శీఘ్రగతిని విస్తృతి మవుతున్నదని, ఇంతా దేశంలో ఇప్పుడు ప్రాంతాల్లో ముఖ్యంగా తూర్పు రాష్ట్రాల్లో విస్తారమైన భూగర్భ జలాలు వెలికి తీయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

చక్కెర దిగుమతికి అవకాశాలు లేవు

చక్కెర దిగుమతి చేసుకొనే అవకాశాలు లేవని కూడా శ్రీ షేర్‌సింగ్ పేర్కొన్నారు. ప్రభుత్వం చక్కెరను దిగుమతి చేసుకొవాలని భారత చక్కెర మిల్లుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్. ఆస్టె ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయంతో ప్రభుత్వం సికీభవించదని ఆయన అన్నారు. ఆ విషయం మనం ఎన్నడూ ఆలోచించకూడదని, చక్కెర దిగుమతి చేసుకొనే సమస్యలేదని, ఇంతకంటె దేశంలో చక్కెర వినియోగాన్ని అదుపు చేయడం మంచిదని ఆయన చెప్పారు.

చక్కెర ఉత్పత్తి తగ్గడంవల్లనే ఈ సంకోభం ఏర్పడిందని, గత ఏడాది చక్కెర ఉత్పత్తి 37.4 లక్షల టన్నులు ఉండగా, ఈ ఏడు 31 లక్షల టన్నులకు పడిపోయిందని మంత్రి తెలిపారు.

—:o:—

దక్షిణకొరియా విదేశాంగ మంత్రి త్వరలో ఢిల్లీరాక

సియోల్, ఆగస్టు 8 : దక్షిణకొరియా విదేశాంగమంత్రి శ్రీ యాంగ్‌ఫి—కిమ్ ఈ నెల 17, 21వ తేదీల మధ్య ఢిల్లీ వెడతారని విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న ఒక ప్రకటనలో తెలియ జేసింది.

భారత విదేశాంగ మంత్రి అహ్వానంపై ఈయన ఢిల్లీ వెడుతున్నారని పేర్కొన్నారు.

హోమియోపతి

హోమియోపతిక్ లాబ్రటరీ రిజిస్ట్రేషన్ కంటుబడ్డై ఇంగ్లీషులో సర్టిఫికేట్ పొందినవారు. Board of Homeopathic Practitioners, Punjab, Fazilka (Punjab)

హోమియోపతి వైద్య విధానానుసారి తెలుగులో సమర్థవంతమైన పెన్సిల్ బ్యూషన్ నుమర్చబడును.

ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, 27—1—24, ఎలూరు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2.

ప్రకటన

ది అభ్యుదయ హైదాబాద్ కార్పొరేషన్ H.O. చీరాల — B.O. విజయవాడ. ది 1—8—72జరిగిన 8వ డ్రా లో ఫలితములు ఎ.208 దేవదూత సాందురంగారావు,నుద్దిపాడు బి. 141 తోట సన్యాసిరావు, లంకపాలెం. సి. 280 నూరి సత్యవతి, పెనుగొండ. డి. 211 వేనీ. సూర్యప్రకాశరావు, చీరాల. ఇ. 308 పల్లపోతు గాంధి, హిల్‌కాలని. (సం.)నూకలనుబ్బారావు,కొంజేటివెంకటేశ్వర్లు. వే నేజింగ్ పార్టనర్లు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూర్తిలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వార పత్రిక మరియు భారత మను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ఉండి	పశ్చిమ గోదావరి
చోడవరం	విశాఖపట్నం

మేనేజరు, ఆంధ్రపత్రిక.

సెంట్రల్ పి.డబ్ల్యు.డి.

మద్రాసు.

తిరుపతిలో కేంద్రీయ పంపిణీ పథకానికి భవన నిర్మాణము : సర్కిల్ ఇంటర్నల్‌రోడ్, బాలాజీనగర్ పథకాలు తెలియవలికి గుర్తించబడిన సెంట్రల్ పి.డబ్ల్యు.డి. పరిధిలోని సమీప రాయలసీమకు చెందిన ఎం. ఇ. ఎస్, కైటేస్, కైటెక్స్ మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి. లకు చెందిన కంట్రాక్టర్ల నుండి దారం ప్రెసిడెంటు తిరుపతి ఆఫీసు నందు తేదీ సెప్టెంబరు 21—8—1972 సా. 3—30 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజిన

బ్యాంకులలో సొమ్ము నిల్వచేసే అలవాట్లు ప్రజలలో బాగా వ్యాప్తి

రిజర్వు బ్యాంకు విడుదల చేసిన గణాంక వివరాలలో వెల్లడి

బొంబాయి, ఆగస్టు 8: బ్యాంకుల శాఖల అభివృద్ధికంటే ఎక్కువగా భారతలో ప్రజలలో బ్యాంకుల యందు డబ్బు నిల్వ చేసుకొనే అలవాటు వృద్ధి చెందిందని రిజర్వు బ్యాంకు నిన్న ప్రచురించిన "భారతదేశపు బ్యాంకుల గణాంక వివరాల పట్టిక లు, 1970" నందు వెల్లడి అవుతున్నది.

1956లో దేశంలో 4067 బ్యాంకు బ్రాంచీలు వుండగా 1970 ఆఖరుకు 11,146కు పెరిగినవి. దానివలన ఒక్కొక్క శాఖ కార్యాలయం నిర్వహించే పని లోగడ 98 వేల మంది జనాభాకు పర్తించగా 15 సంవత్సరాలలో అనగా 1970 ఆఖరుకు 49 వేల జనాభా కొక్కటి వచ్చాయి. సంబంధించిమాత్రమే బ్యాంకుల శాఖల కార్యకలాపాలు వర్తిస్తున్నవి.

తలసరి డిపాజిట్‌లు, తలసరి పరపతి (క్రెడిట్) లెక్కలు అనుసరించి, ప్రజలలో బ్యాంకింగ్ అలవాటు శాఖల విస్తరణ కంటే ఎక్కువగా వృద్ధిచెందినట్లు తెలుస్తున్నది.

1956 లో తలసరి డిపాజిట్ రు. 29 మాత్రమే అయివుండగా, 1970 ఆఖరుకు రు 111 కు పెరిగింది. 1970 ఆఖరుకు మొత్తం బ్యాంకు డిపాజిట్‌లు రు 6 వేల కోట్లకు కొంచెం ఎక్కువగావున్నది. అనగా ఇది జాతీయ ఆదాయంలో 18శాతం. 15 ఏండ్ల క్రింట జాతీయ ఆదాయంలో 10 శాతం మేరకు మాత్రమే డిపాజిట్‌లు మొత్తం వుండేది. ఈ సంవత్సరం బ్యాంకు డిపాజిట్‌లు రు. 7 వేల కోట్లకు మించింది. అనగా, బ్యాంకు డిపాజిట్‌లు జాతీయ ఆదాయంలో ఇంకా హెచ్చు శాతం వున్నట్లు తెలుస్తుంది.

ఒక్కొక్క బ్యాంకుశాఖకు 1956 లో సగటున డిపాజిట్ రు 29 లక్షలు కాగా, 1968 ఆఖరుకు రు 59 లక్షలకి పెరిగింది. అయితే ఆ తరువాత, జాతీయకరణ అవతరం బ్యాంకుల శీఘ్ర విస్తరణ ప్రధానకారణంగా డిపాజిట్‌లు 1970 ఆఖరుకు రు.54 లక్షలు అయినది.

—:o:—

సాహిత్య అకాడమీ ఉత్తమ కృషి

విద్యామంత్రి శ్రీ భట్టం ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 8: భాష, సంస్కృతివికాసం దేశ సమగ్రతను పరిరక్షించి భద్రపరిచేందుకు దోహదపడుతుందని విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి ఇక్కడ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్తు ఆవరణలో నిన్న సాయంత్రం జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ప్రచురించిన 7 ఉద్గ్రంథాలను ఆయన ఆవిష్కరిస్తూ సాహిత్యానికి అవధులు లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చేస్తున్న ఆదిలక్ష్మి ఆయన ప్రశంసిస్తూ రచయితల్లో సృజనాత్మక దృష్టిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

సభకు అకాడమీ అధ్యక్షులు డాక్టర్ జెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

మూలపన్న పండితులను, రచయితలను వెలుగులోకి తీసుకురావడానికి అకాడమీ కృషి చేయాలని మంత్రి శ్రీ భట్టం కోరారు. అకాడమీ ప్రచురణలను ప్రజలలో మంచి గిరాకీ వుందని, అవి కొనుగోలుకు దొరకడం లేదంటే, వాటి ప్రాశస్త్యం వెల్లడి అవుతున్నదని విద్యామంత్రి పేర్కొన్నారు.

డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన పిదప దేశ భాషల అభివృద్ధి గమనీయంగా జరుగుతున్నదని చెప్పారు. ఆంధ్ర సాహిత్యంలో అనేక ప్రక్రియలు వస్తున్నందుకు ఆయన హర్షం వ్యక్తపరచారు. పదిహేనేండ్లుగా అకాడమీ చేస్తున్న కృషి నిరుపమానమైనదని ఆయన తెలిపారు.. ఒకప్పుడు హైదరాబాదులో తెలుగు మాట్లాడడానికి భయపడే పరిస్థితులు వుండినవని, ఇప్పుడు ఇక్కడ తెలుగు భాషాభివృద్ధి జరుగుతున్నదని కూడా ఆయన వివరించారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో తెలుగు భాష పై పరిశోధన చేసేవారు రోజురోజుకు పెరుగుతున్నందుకు ఆయన సంతోషం వ్యక్తపరుస్తూ తెలుగు భాషాభివృద్ధికి ఇలా దోహదం జరుగుతున్నదన్నారు. పదిహేనేండ్లుగా అకాడమీ అధ్యక్షులుగా వున్నామని, తాము దేశంలోని ఏ ప్రాంతంలో వున్నా, తమను అధ్యక్షులుగా వుంచి, తెలుగు

(మిగతా 6 వ కాలంలో)



తెలంగాణా స్వాతంత్ర్య సమరయోధుల సభ ఈనెల 5 వ తేదీన గాంధి భవనంలో జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆ సభలో ప్రసంగించారు వేదిక పైన ఆశీనులైనవారిలో శ్రీయుతులు కోదాటి నారాయణరావు, ఉమ్మెత్తాల కేశవరావు, గోవిందరావు ట్రస్టీస్, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ పండిట్ నరేంద్రజీ ప్రభృతులు వున్నారు.

వాతావరణ కాలుష్య నివారణకు 28,700 కోట్ల డాలర్లు వ్యయం

ప్రెసిడెంట్ నిక్సన్ సూచన

వాషింగ్టన్, ఆగస్టు 8: ప్రస్తుత వాతావరణ కాలుష్య నివారణ ప్రమాణాల నమనరించి ఈ దశాబ్దంలో అందు నిమిత్తం (గాలి, నీరు కాలుష్యనివారణకు) అమెరికా 28700 మిలియన్ డాలర్‌లు ఖర్చుచేయవలసి వుంటుందని ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ నిన్న కాంగ్రెసుకు (అమెరికాలో పార్లమెంటుకు) తెలియచేశారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు రెండింటికి సంబంధించి ఈ వ్యయం అంచనా వేయబడింది.

పరిసరాల ప్రమాణం నిష్ఠయాల మండలి తృతీయ వార్షిక నివేదికతో జతచేసి కాంగ్రెస్ (పార్లమెంటు)కు పంపిన సందేశంలో ప్రెసిడెంటు నిక్సన్ చాలా నగరాలలో గాలి మెరుగు పడుతున్నదనీ అయితే, నీటి కాలుష్యం అరికట్టుటకు ఎంతో చేయవలసింది వుందనీ తెలియజేశారు.

అనేక ప్రాంతాల్లో కొత్త శాసనాలు చేయవలసిన అవశ్యకత వుంది. ప్రభుత్వం సూచించిన ప్రతిపాదనలపై తక్షణ చర్యగైకొనటం అవసరం అని శ్రీ నిక్సన్ తెలియచేశారు.

తక్షణం తీసుకోవలసిన చర్యలని (శ్రీ నిక్సన్ పేర్కొన్న వాటిలో, మత్తు పదార్థాల తయారీలో మిగిలిపోయే వ్యర్థ పదార్థం విషయమై తీసుకోదగు జాగ్రత్త గురించి శాసనాలు చేయటం, విద్యుత్ ఉద్పాదక కేంద్రాల స్థలాల విషయమై ప్రణాళికా నిబంధనలు) ప్రమాదకరమైన గంధకిక ఆమ్ల జనితం వాసనలు వెలువడే విభాగంపై పన్ను విధించటం, వన్యమృగ రక్షణకు ఫెడరల్ పరిపాలన నిర్వహణ ద్వారా తీసుకొనే చర్యలు విస్తృత పర్యటనం ముస్తగుపరచి వున్నవి.

న్యూఢిల్లీ, ఆగస్టు 8: జమ్ము—కాశ్మీర్ రాష్ట్రం ప్రజా ఋణం— బాండులు వగైరాల అజ్మాయిషీకి భారత రిజర్వు బ్యాంకునకు అధికారమిచ్చే బిల్లు లోక్‌సభలో ప్రతిపాదన జరిగింది. వచ్చే నెల నుంచి ఈ బిల్లులోని ఏర్పాట్లు అమలులోకి వస్తాయి.

* సినిమా ప్రకటనలు *

తప్పక చూడండి

రవిశంకర్ పిక్చర్స్‌వారి

"మేనకోడలు"

కృష్ణ, జమున

కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్ వారి

పండంటి కాపురం

కృష్ణ, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, జమున, దేవిక, విజయనిర్మల, బి. సరోజదేవి.

జెమినీ వారి

మంచిరోజులు వచ్చాయి

నాగేశ్వరరావు, కాంచన

ఉషాకిరణ్ వారి

మానవుడు - దానవుడు

శోభన్‌బాబు, జయప్రద

ఇప్పటివరకు బంగ్లాదేశ్‌కు రు. 166 కోట్ల సహాయం వాగ్దానం

రాజ్యసభలో ఆర్థిక మంత్రి చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8: బంగ్లాదేశ్‌కు సహాయం చేసే నిమిత్తం బడ్జెట్‌లో కేటాయించిన రు. 200 కోట్లలో రు. 166 కోట్ల మేరకు అప్పుడే వాగ్దానం చేయబడిందని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ మొత్తాన్ని అందజేయడం ఇంకా జరుగుతున్నదనీ, ఇంతవరకు ఖచ్చితంగా ఎంత మొత్తం ఇచ్చిందీ చెప్పడం కష్టమనీ శ్రీ చవాన్, శ్రీ ఎం. కె. మొహతా, తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూతా చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం భారతదేశాన్ని అదనపు సహాయం అర్థించిందా?అని శ్రీ మొహతా ప్రశ్నించగా,లేదు అని శ్రీ చవాన్ ప్రత్యుత్తరమిచ్చారు.

ఉభయదేశాల ప్రధానుల నిర్ణయాన్నిఅనుసరించి అభివృద్ధికృషిలో ఏ రంగంలో పరస్పర సహకారానికి వీలుఉంటుందో పరిశీలించేందుకు రెండుదేశాల ప్రణాళికాసంఘాల ప్రతినిధులు నిర్ణీత వ్యవధులలో సమావేశం కావలసిఉంటుందేదనీ, ఈ సందర్భంలో బంగ్లాదేశ్ ఆర్థిక, ప్రణాళికాశాఖ మంత్రి ఇటీవల న్యూఢిల్లీపర్యటనకూడా శ్రీ చవాన్ సభవారికి చెప్పారు. బంగ్లాదేశ్ వార్షిక ప్రణాళికకు భారతదేశం అదనపు ఆర్థిక సహాయం సమకూర్చే విషయమై ఆయన భారత ప్రభుత్వంతో చర్చలు జరుపలేదనీ, ఉభయ దేశాల మధ్య ఏర్పడిన సన్నిహిత ఆర్థిక సహకారాన్ని సమీక్షించి, దానిని మరింత పటిష్ఠం చేసుకునే మార్గాలను అన్వేషించడం మాత్రమే జరిగిందనీ వివరించారు.

భారత ఆర్థిక వ్యవస్థపై మితిమించిన భారం పడకుండా చూచేందుకు బంగ్లాదేశ్‌కు ఇతోధికంగా సహాయం చేయవలసిందిగా భారతప్రభుత్వం మిత్రరాజ్యాలనుకోరుతుందా? అని శ్రీ మొహతా ప్రశ్నించగా, శ్రీ చవాన్ బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం కల స్వతంత్ర రాజ్యమనీ, దానిపట్ల ఇలాంటి వైఖరి తగదనీ శ్రీ చవాన్ ఆక్షేపణ తెల్పారు. భారతదేశానికి సంబంధించినంతవరకు, "బంగ్లాదేశ్‌కు తోడ్పడేందుకు మనం మనశాయతక్కులా ప్రయత్నించాలి" అని కూడా ఆయన అన్నారు.

ముఖ్యంగా ఆహారధాన్యాల సరఫరాలకు, ముడినూనెలకు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత దేశాన్ని ఆర్థికసహాయం కోరిందనీ, ముడి నూనెలు దిగుమతికి పెట్రోలింగ్‌ఋణం, నౌకలు, విమానాలు కొనుగోలుకు సుదీర్ఘఋణం కూడా ఉన్నాయనీ శ్రీ చవాన్ శ్రీ కల్యాణ్‌రాయ్ చెప్పారు.

శ్రీ ఎస్. జి. గోరే అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరమిస్తూ బంగ్లాదేశ్ అభివృద్ధి ప్రణాళికను భారతదేశం అభివృద్ధి ప్రణాళికలో, చొప్పించే ప్రసక్తిలేదనీ, అయితే ఆ దేశం అభివృద్ధి ప్రణాళిక తయారీకి తన అనుభవాన్ని అందజేయడానికి భారత దేశం సంసిద్ధత తెల్పిందనీ చెప్పారు.

—:o:—

పాక్ రైల్వేబోర్డు అధ్యక్షుని రాజీనామా

భుట్టో ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: రియాజత్‌పూర్ వద్ద రైలుప్రమాదం జరిగినదరిమిలా పాకిస్తాన్ రైల్వేబోర్డు అధ్యక్షుడు సమర్పించిన రాజీనామాను అధ్యక్షుడు శ్రీ భుట్టో ఆమోదించారని పాకిస్తాన్ రేడియో తెల్పింది.

అయితే కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఫుల్‌ఖ్‌ముస్తఫాజటోయ్ సమర్పించిన రాజీనామా శ్రీ భుట్టో ఆమోదించలేదని కూడా పాక్ రేడియో పేర్కొన్నది.

20 ఆర్డినెన్సులపై పాక్ జాతీయ శాసనసభ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 8: వచ్చే మంగళవారం నుంచి ఇస్లామాబాద్‌లో సమావేశం కానున్న పాకిస్తాన్ జాతీయ శాసనసభ సుమారు 20 ఆర్డినెన్సులను ఆమోదించే విషయం పరిశీలించగలదని పాకిస్తాన్ రేడియో తెల్పింది.

పాకిస్తాన్ మంత్రివర్గం నిన్న రావల్పిండిలో నాలుగు గంటలపాటు సమావేశమై, జాతీయ శాసనసభకు సమర్పించనున్న వివిధ శాసనాలను పరిశీలించింది.

కార్మిక సంబంధాల విషయమై ఒక బిల్లును ఆమోదించింది.

వియత్నాంగ్‌కు విబంధదేశాల సభలో స్థానం ఖరారుకాని స్థితి

జార్జిటౌన్, ఆగస్టు 8: విబంధదేశాల విదేశాంగ మంత్రుల సభ జరుగనున్న సందర్భంగా నిన్న రాత్రి యిక్కడ జరిగిన అధికారులు, రాయబారుల స్థాయి సమావేశం దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి పూర్తి సభ్యహోదా మంజూరు, కంబోడియా స్థానంపై రెండు ప్రత్యర్థి ప్రభుత్వాల వాదనలపై పరిష్కారం విషయంలో ఒక నిర్ణయానికి రాలేక పోయింది.

ఈ విషయాలపై నిర్ణయాన్ని విదేశాంగ మంత్రులకే వదలి చేయడం జరిగింది.

తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి స్థానమివ్వాలన్న కోరికను క్యూబా, అల్జీరియా, ఈ ప్రభుత్వానికి ఈ వరకే దవుత్య రీత్యాగుర్తింపు యిచ్చిన దేశాలు బలపరుస్తున్నాయి. ఈ ప్రభుత్వాన్ని భారత్ యింతవరకు గుర్తించలేదు. అయితే యీ సమస్యపై విదేశాంగ మంత్రుల మధ్య కుదిరే ఏకాభిప్రాయాన్ని బట్టి భారత్ వ్యవహరిస్తుందని తెలుస్తున్నది. తెరవెనుక జరుగుతున్న చర్చలను బట్టి చూస్తే ఈ సామూహికాభిప్రాయం కుదిరే అవకాశాలు కనిపించడం లేదు.

సమావేశంలో బహ్రైన్, సంయుక్త అరబ్ ఎమిరేట్స్‌ను చేర్చుకొనడం గురించి కూడా అధికారులు రాయబారుల స్థాయి సమావేశంలో నిర్ణయం జరగలేదు.

విబంధ దేశాల విదేశాంగ మంత్రుల సభకు అధ్యక్షుడుగా గయానా విదేశాంగ మంత్రి శ్రీ రామ్‌పాల్‌ను ఎన్నుకోవాలని నిర్ణయం జరిగింది. అర్థిక వ్యవహారాల సంఘం ఉపాధ్యక్ష పదవికి భారత్ ఎన్నికయింది. రాజకీయ సంఘం ఉపాధ్యక్ష పదవికి టాంజానియా ఎన్నికయింది.

భారత్ పేరును సింగపూర్ ప్రతిపాదించగా, ఇరాక్ బలపర్చింది.

నర్సాపురం టీచర్ల ధర్నా

జీతాలు, బకాయిలు చెల్లింపు కోరుతూ

నరసాపురం, ఆగస్టు 8: నరసాపురం మున్సిపల్ టీచర్లు 140 మంది తక్షణమే జీతాలు, బకాయిలు చెల్లింపును కోరుతూ ఈ ఉదయం నుంచి మున్సిపల్ ఆఫీసుముందు ధర్నా ప్రారంభించారు.

కొన్ని నెలలుగా జీతాలు లేవని, టీచర్లు ఉపవాసాలతో బ్రతకవలసి వస్తున్నదని, 1969 నుంచి బకాయి జీతాలు ఒక్కొక్కరికి రు. 1300 నుంచి రు. 3700 ల వరకు రావలసి వుందని, గత్యంతరం లేక ఈ ధర్నాను ప్రారంభించవలసి వచ్చిందని కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ అక్కు సూర్యనారాయణ ప్రకటించారు.

జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం గ్రాంటు రు. 66 వేలు ఒకటి రెండు రోజులలో రాగలదని అప్పుడివెల్లించగలమని కమీషనర్ శ్రీ పెదకాపు తెలియజేశారు.

ప్రస్తుతం ఈ ధర్నా సమయోచితం కాదని. పురపాలక సంఘం అభిప్రాయ పడుతున్నదని, టీచర్ల చర్యను నివారించలేక పోయినా తీవ్ర సానుభూతి— సహకారం లేక పోలేదని చెయిర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణ రావుగారు అన్నారు.

—:o:—

డాక్టర్ పి. శివారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 8: కొలంబోలో ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగే శ్రీలంక క్షేత్ర వైద్యసంఘం 14 వ వార్షిక సభకు ప్రధాన అతిథిగాను, అధ్యక్షత వహించడానికి స్థానిక సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. శివారెడ్డిగారిని ఆహ్వానించారు. ఈ సందర్భంలోనే డాక్టర్ రెడ్డి ఆ దేశంలోని వైద్య కళాశాలలు, ఆసుపత్రులు గ్రామీణ క్షేత్ర చికిత్సా కేంద్రాలను కూడా సందర్శించి వస్తారు.

—:o:—

న్యూఢిల్లీ, ఆగస్టు 8: వేరుశనగ నూనె ధరలు పెరిగినందున దేశంలోని అన్ని మండలాలలోను వనస్పతి ధరలను కిలోగ్రాముకు 20 పైసలు తగ్గిస్తూ పెంచినట్లు అధికార ప్రకటన జరిగింది.

వి. ఎల్. డబ్ల్యు. ల నిరాహారదీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 8: హైదరాబాద్‌ల సచివాలయంముందు ఈనెల 11వతేదీ నుండి జరిగే నిరవధిక నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొనాలని బమ్మం జిల్లా అభివృద్ధి అధికారుల సంఘం కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామలు ప్రసంగిస్తూ గ్రామాభివృద్ధి అధికారుల వి. ఎల్. డబ్ల్యు ఉద్యోగ పరిస్థితుల పరిష్కారానికి ప్రభుత్వం ఎట్టివర్యలు తీసుకొనలేదని విమర్శించారు.

"సుఫల 15:15:15

నా పంటలను బంగారంగా మార్చినట్టు-ఈ రజతోత్సవం స్వర్ణోత్సవంగా మారాలి"

దేశస్వాతంత్ర్య రజతోత్సవ సమయంలో ఇది, అతను యధాలాపంగా వెలిబుచ్చిన కోరికమాత్రం కాదు, దేశమంతటా సస్యవిప్లవానికి చేయూతనిచ్చిన వేలాది యువజన అభ్యుదయ కర్షకుల లాగనే, ఆయేటి కాయేడు దాని సుస్థిరతకు దోహదంచేయాలని అతను కంకణం కట్టుకున్నాడు. నిజమే! సంకీర్ణరసాయన ఎరువైన సుఫల 15:15:15 ట్రాంబేయారియాలను విజ్ఞతతో వినియోగించడంవల్ల ఇది సాధ్యపడింది. పండించేపంట ఏదైనాకానివ్వండి, సుఫల ట్రాంబేయారియాల వినియోగంతో నిర్ణీతప్రాంతంలో, నిర్ణీతగడువులో ఫలసాయం-దిగుబడి అత్యధికమవుతుంది. అద్వితీయమైన అత్యధిక దిగుబడికి, మొట్టమొదట, ఎఫ్. సి. ఐ. వారిచేత మీసేల పరీక్షచేయించండి.

ఏరియా ఆఫీస్

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.(ట్రాంబే యూనిట్)

(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-10-173 ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్-4

సుఫల



"ఆదినాథ కుటీరపరిశ్రమలు" తెలుగు పుస్తకము, అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు. వెల : రు. 10. దేశీయుల 464 పుటలు వెల : రు. 16. తపాలాఖర్చు 3-00.

Cottage Industry AM-25) P.B.No. 1262 Anguri Bagh Market Delhi-6

ఆంధ్ర ప్రభుత్వము

సమాచార పౌర సంబంధ యాంత్రిక శాఖ

టెండరు నోటీసు

సీల్ చేయబడిన టెండర్లు తేది 14-8-72 సా. 4 గం. వరకు కలెక్టరు సమాచార పౌర సంబంధ యాంత్రికశాఖ వారిచే కోరబడుచున్నవి. సదరు టెండరు ఫారములు జిల్లా పౌర సంబంధ శాఖాధికారి కార్యాలయము నందు రు. 2 నేరుగాగాని మనియార్డరుద్వారా గాని తెల్పించి పొందవచ్చును. టెండరు శాఖలు సరచునపుడు రు. 200 - ధరావతు చెల్లించవలెను.

బీజు వివరములు

హర్నికి టెండరుయందు ప్రభుత్వ భవనము లందు 3 సం.లకు శాఖాహార మాంసాహార కాంటీను నడుపుటకు బీజుకు యివ్వబడును.

ఏ టెండరునైనను, అన్ని టెండర్లనైనను ఎట్టి కారణము లేకనే కలెక్టరు వారు గాని వారి అధికారము పొందినవారుగాని తిరస్కరించుటకు హక్కు కలిగియున్నారు. టెండరు పత్రములపై కాంటీన్ బీజుకు పేరిక్కొనుటకు అని వ్రాయవలెను.

సదరు టెండర్లు తేది 14-8-72 సా. గం. 4 30 వి. కు బహిరంగముగా తెరువబడును. సమాచార పౌర సంబంధశాఖ డైరెక్టరు వారు బీజుకు యిచ్చుటకు భాయము చేసిన వెంటనే సదరు భవనమును బీజు వారచుక స్వాధీనము చేయబడును.

(సం) వి. వి. రామారావు,
విత్తూరు, 28-7-72 } కలెక్టరు. పౌర సంబంధశాఖ.

భూపరిమితుల బిల్లుపై సూచనలు

శాసనసభా కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 8: ఆంధ్రప్రదేశ్ భూపరిమితులబిల్లుకు సంబంధించిన సంయుక్త పరిశీలక సంఘం, ప్రజల నుంచి వ్రాతమూలకమైన సూచనల నివేదికలను ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఒంటిగంట వరకు హైదరాబాదులోని శాసన సభా భవనం కమిటీ రూంలో స్వీకరించ గలదని శాసనసభా కార్యదర్శి శ్రీ ఎ. శంకరరెడ్డి నేడొక ప్రకటన చేశారు. శాసన సభా కార్యదర్శి లేదా ఈ కమిటీ చిరునామాకు పైన వివరించిన గడువులోగా వ్యక్తులు, సంస్థలు తమ నివేదికలను పంపవచ్చు.

—:o:—

న్యూఢిల్లీ, ఆగస్టు 8: సంవత్సరాన్ని మొత్తాలను, వ్యాపారపు ఖర్చులుగా చూపి, ఆదాయపన్ను రిటర్నులలో మినహాయింపు కోరడానికి గల అవకాశాన్ని తొలగిస్తూ నేడు లోక్ సభలో ఆర్డినెన్సు స్థానే బిల్లు ప్రతిపాదింపబడింది.

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ బ. అమావాస్య

1972వ సం. ఆగస్టు 9 బుధవారం బుధ: బ. అమావాస్య: ప 10.56, ఆ తెల్ల రా. 11.04, వర్జ్యం: ప. 11.58 మొదలు 1.33 వరకు.

1972వ సం. ఆగస్టు 10 గురువారం, గురు: శు. పాడ్యమి: ఉ. 10.14 మఘ: రా. 11.22, వర్జ్యం: ప. 11.13 మొదలు 12.50 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యప్రియము తన మనంబునకుగు దా
నొరులకు నవి సేయకువికి
పరాయణుడు పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ బ. అమావాస్య
బుధవారం

యువశాస్త్రవేత్తల సమస్యలు

దేశంలో శాస్త్రవిద్యలు చదువుకుంటున్న విద్యార్థులు బహు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి సమస్యలను కొన్నింటిని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ హైదరాబాదులో జరిగిన ఖనిజ పనరుల సదస్సును ప్రారంభించిన సందర్భంలో తమ ప్రసంగంలో వివరించారు. యువ శాస్త్రవేత్తలలో నిస్పృహ, పరిశోధన కొనసాగించుటకు అవకాశాలలేమిని గురించి తరచు వినవస్తూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితికి మార్గాంతరం కూడా ఆయన సూచించారు. యువశాస్త్రవేత్తలు తమ సమస్యలను గురించి తమలో తాము చర్చించుకొని ప్రభుత్వానికి తెలియపరిస్తే వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం యావచ్ఛక్తితో కృషి చేస్తుందని గవర్నరు ఖండూభాయ్ అన్నారు. అంతేగాక యువశాస్త్రజ్ఞులు తమ సమస్యలను సమిష్టిగా మదింపు చేసుకొని వాటిని పరిష్కారార్థం ప్రభుత్వం ముందు, ప్రణాళికా సంఘం ముందు ఉంచాలని కూడా ఆయన సూచించారు.

యువశాస్త్రజ్ఞులు తమసమస్యలను ఏవిధంగా ఆలోచించుకొని ఎవరి ముందు ఉంచాలన్నా, ముందు ఆశాస్త్రజ్ఞులలో ఉన్ననిరుద్యోగాన్ని తొలగించవలసి ఉంటుంది. ఈ నిరుద్యోగం విషయాన్ని గురించి అదే సదస్సులో జాతీయ భౌతిక పరిశోధనా సంస్థ డైరెక్టరు డా. హరి నారాయన్ కొంత వివరించారు. పంచవర్ష ప్రణాళికలద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించ బడి నప్పటికీ నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉన్నదని ఆయన చెప్పినదాన్నిబట్టి విదితం అవుతున్నది. కాబట్టి ముందు ప్రభుత్వం వారేమి, ప్రణాళికా సంఘం వారేమి ఈ నిరుద్యోగాన్ని తొలగ బెట్టడానికి అవసరమైన కార్యక్రమాలను గురించి ఆలోచించవలసి ఉంటుంది.

యువ శాస్త్రవేత్తలు తమ ఇతర సమస్యలను గురించి ప్రభుత్వం వారికి, ప్రణాళికా సంఘం వారికి నివేదించుకోవాలన్నా, ఈనిరుద్యోగ సమస్యను తీర్చవలసే ఉన్నది.

ఇప్పుడు ఉద్యోగాలు లేక సతమత మవుతున్న యువ శాస్త్రవేత్తలు అట్లా ఉండగా, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం విశ్వవిద్యాలయాలలో పరీక్షలు ఇచ్చి ఇంకా అనేక మంది యువ శాస్త్రజ్ఞులు బయటికి వస్తున్నారు. వీరికి తగు ఉద్యోగ సదుపాయాలు లేని సందర్భం ఉన్నప్పుడు, వారిలో నిస్పృహ బయలుదేరడం సహజం. ఈ పరిస్థితి ఈ శాస్త్రజ్ఞులు ఇతర దేశాలకు పోయి అక్కడ కుదురుకుపోయి ఉండటానికిగూడా దారి చేస్తున్నది. శాస్త్ర విద్యలు అభ్యసించిన వారు గూడా జీవనోపాధికి తదితరమైన రంగాలలో ఉద్యోగాలకు తాపత్రయం చెందుతూ ఉండటం గూడా గోచరిస్తున్నది. ఒక విధంగా చూస్తే మనదేశంలో శాస్త్ర విద్యలు ఉద్దిష్ట ఫలకారులు అవుతున్నాయా అనడం లేదా అన్న అనుమానం కూడా కలుగుతుంది. కాబట్టి యువశాస్త్రజ్ఞులు కూడా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సూచించిన విధంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి సమిష్టిగా చర్చించుకొని వాటిని గురించి ప్రభుత్వానికి ప్రణాళికా సంఘానికి నివేదించుకునే పక్షంలో అప్పుడు వారు యువ శాస్త్రజ్ఞులు పడుతున్న అవస్థలను గమనించి తగు పరిష్కార మార్గాలను ఆలోచించి తగు ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

—:o:—

ఎం.ఎ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 8: 72 మే నెలలో జరిగిన ఎం. ఎ. పరీక్షలో ఈ దిగువ విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఎం. ఎ. ఆంధ్రోపాలజీ ఫైనల్

మొదటి తరగతి: 2831 36 37 39 59.

రెండవ తరగతి: 2829 30 32 33 34 54 56 57.

మూడవ తరగతి: 2855

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు: 2822 28 35 38 58: సోషల్ ఆంత్రోపాలజీ విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

ఎం. ఎస్. సి.

బ్రాంచ్ I జూఆలజీ (ఫైనల్)

వాల్తేరు, ఆగస్టు 8: మే నెలలో జరిగిన ఎం. ఎస్. సి. (జూజీ) పరీక్షలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

పారసైటులజీ—స్పెషలైజేషన్

మొదటి తరగతి: 630 31 32 33 34 35 36 37 38 39 41 42 43 44 45 46 47 48.

రెండవ తరగతి: ఎవరూ లేరు.

640: ఫలితం తరువాత ప్రకటింపబడును.

విజయవాడ, ఆగస్టు 8: ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ ఆంధ్రరత్న భవనములో కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం అత్యవసర సమావేశం జరుగును. ఆ సమావేశంలో స్వాతంత్ర్య రజతోత్సవాలను గురించి స్వాతంత్ర్య సమర యోధుల సన్మానం చేయుట గురించి కాంగ్రెసు సభ్యత్వం గురించి, చర్చించబడునని పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ప్రకటిస్తున్నారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలకు 17 హరిజనవాడల విద్యుదీకరణ

కృష్ణాజిల్లాలో ఏర్పాటు: సమన్వయ సంఘ నిర్ణయం

బందరు, ఆగస్టు 8: స్వాతంత్ర్య దిన రజతోత్సవాల సందర్భంగా కృష్ణా జిల్లాలోని 17 నమితులలోను ఒక్కొదానిలో ఒక్కొక్క హరిజనవాడకు విద్యుత్ సౌకర్యం సమకూరుస్తారు. బందరులో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి అధ్యక్షతన జరిగిన సమన్వయ సంఘం సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

తామరకొల్లు (కైకలూరు సమితి) పెద కొమ్మిడి (మండవల్లి సమితి) దొండపాడు (మోటూరు సమితి) మనుముక్కల (అవనిగడ్డ సమితి) మంగిన పూడి (బందరు సమితి) నత్తిపల్లి (బంటుమిల్లి సమితి) వెటగాని(మొవ్వ సమితి) ధర్మవరప్పాడు (చిల్లకల్లు సమితి) నారాయణపురం (ఉయ్యూరు సమితి) వెల్లంకి (కంచికచర్ల సమితి) కనిమోలు (తిరువూరు సమితి) సీతారాంపురం (విస్సన్నపేట సమితి) సీతాద్రపురం (నూజివీడు సమితి) కేతనపేట (మైలవరం సమితి) కేతవరువిపాయ (నందిగామ సమితి) అరిగేరామస్వామినగర్ (కంకిపాడు సమితి) సామిపల్లె (గన్నవరం సమితి)

అన్ని విద్యా సంస్థల వారు 14 వ తేదీ అర్ధరాత్రిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

ఉదర వ్యాధి అరికట్టడానికి తీసుకునే చర్యలను జిల్లా వైద్య అధికారి డా. చంద్రశేఖరరావు వివరించారు.

ఆగస్టు 23న పట్టణాలలోను, సమితులలోను, పంచాయితీలలోను ప్రకాశం శత జయంతి వేడుకలు జరుగుతాయని జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి వివరించారు.

—:o:—

'మహామేధావి, దేశభక్తులు శ్రీఅరవిందులు'

శతవార్షిక జయంతి సభలో పలువురు వక్తల వివరణ

విజయవాడ, ఆగస్టు 8: అరవిందమహర్షి మహా మేధావి. వేదాంత రహస్యములను వెలికి తీసిన వాడు. ఆయన ఆధునిక రాజకీయ వేత్తలవంటి వాడు కాడు. యోగ, తాంత్రికాలను రెండిటిని సాధించిన మహా పురుషుడు, దేశ భక్తుడు అని శ్రీ అరవిందుల శతవార్షిక జయంతి మహోత్సవంలో పాల్గొంటూ శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు నిన్న సాయంకాలం ఉద్ఘాటించారు.

విజయవాడ శ్రీ అరవిందు కేంద్రం వారు అరవిందు విశ్వవిద్యాలయ అవ్‌చోక్ కమిటీ వారు నేటి సాయంకాలం స్థానిక దుర్గా భవన్‌లో అరవింద మహర్షి సంస్మరణ మహా సభను ఏర్పాటు చేశారు.

శ్రీ అరవిందమహర్షికి కవిత్వ తత్వంపై 'సీడ్ ఆఫ్ గ్రాండియర్' అనే గ్రంథాన్ని రచించిన శ్రీ ఎస్. కృష్ణశర్మ అరవిందు హృదయాన్ని చూసి యీ గ్రంథాన్ని వ్రాశారనటం లో తమిళ ఎట్టి సందేహం లేదు అని శ్రీ జటావల్లభులన్నారు.

భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి పూర్తిగా చాటిన వాడు. సనాతన భారత ధర్మాన్ని ప్రపంచానికి చూపినవాడు అయిన అరవిందు కారణజన్ముడు. మహా వేదాంతి, పలుభాషా కోవిదుడు అని, ఆయన వందేమాతరం అన్నే పత్రికను కూడా నడిపారని వక్తలు తమ భక్త్యంజలి ఘటించారు.

శ్రీయుతులు ఎస్. కృష్ణశర్మ, సి. వి. కృష్ణారావు, శ్రీ రామకవచం, వెంకటేశ్వర శాస్త్రి, శ్రీ మేమూరి వెంకటనరసింహారావులు ప్రసంగించారు. శ్రీ పి. కృష్ణారావు స్వాగతం చెప్పారు.

శరావతి విద్యుత్ ప్రాజెక్టులో దెబ్బతిన్న సొరంగం మరమ్మతు

ఆగస్టు 19 నుంచి సెప్టెంబరు 3 వరకు ఐదు విద్యుదుత్పత్తి యూనిట్లు మూసివేత

బెంగుళూరు, ఆగస్టు 8: దెబ్బతిన్న ఒకటవ సొరంగాన్ని మరమ్మతుచేసే నిమిత్తం శరావతి జల విద్యుత్ ప్రాజెక్టులోని ఎనిమిది యూనిట్లలో ఐదు యూనిట్లను ఆగస్టు 19 వ తేదీనుంచి సెప్టెంబరు 3 వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎం. చెన్న బసప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆగస్టు 14 వ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న దక్షిణ ప్రాంత విద్యుత్ గ్రిడ్‌నుంచి విద్యుచ్ఛక్తి తీసుకోనున్నందున ఈ యూనిట్లను మూసివేసిన కాలంలో వాడకందారులకు కలిగే అసౌకర్యం చాలా తక్కువగా ఉండగలదని కూడా ఆయన పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

మహారాష్ట్ర నుంచి కూడా విద్యుత్ సరఫరా పొందటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. నారాయణరావు, మహారాష్ట్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరపడానికి 9 వ తేదీన బొంబాయి వెడుతున్నారు.

శరావతి ప్రాజెక్టులోనిఒక్కొక్క యూనిట్ 89.1 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తుంది.

సొరంగం మరమ్మతు చేయడానికి అవసరమైన సాధన సంపత్తిని అప్పుడే సమకూర్చుకొనడం జరిగిందనీ, ప్రత్యేక నైపుణ్యంగల నాలుగైదు సంస్థలకు ఈ మరమ్మతు పని అప్పగించబడిందనీ శ్రీ చెన్న బసప్ప తెల్పారు.

మరమ్మతులలో తొడ్పడేందుకు ప్రత్యేక నైపుణ్యంగల ఇద్దరు ఇంజనీర్లను పంపవలసిందిగా కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టరు కె. ఎల్. రావును రాష్ట్ర ప్రభుత్వం కోరిందని కూడా ఆయన చెప్పారు.

—:o:—

జగ్గయ్యపేటలో వర్తకుల హర్తాల్

పోలీసు అధికారుల ప్రవర్తనకు నిరసనగా బంగారందుకాణాలుబంద్

జగ్గయ్యపేట, ఆగస్టు 8: ఆంధ్ర—తెలంగాణా ప్రాంతం పోలీసు అధికారుల అనుచిత ప్రవర్తనకు నిరసనగా యిక్కడి వెండి బంగారు వర్తకుల సంఘం వారు ఆగస్టు 4 వ తేదీనుండి హర్తాల్ జరుపుతున్నారు. పోలీసు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. విచారణ జరుపడానికి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ఇక్కడ మకాం చేస్తున్నారు. ప్రభుత్వం వారు తగు రక్షణ కలిపించే వరకు హర్తాల్ కొనసాగించడానికి వర్తక సంఘం వారు నిర్ణయించారు. వస్త్ర వ్యాపారుల సంఘం, కిరాణా వర్తకుల సంఘం ఇనుప వ్యాపారులు నిన్న హర్తాల్‌జరిపించారు. గ్రామ అధికారి గాని సర్పంచ్ గాని సర్టిఫికెట్ యివ్వనిదే ఎవరినుండి బంగారం కొనుగోలు చేయరాదని నిర్ణయించారు. (స్వ వి.)

బంగ్లాదేశ్‌కు భారత్ బియ్యం

కేంద్రమంత్రి శ్రీ ఖాదిల్కార్ వివరణ

ఢాకా, ఆగస్టు 8: బంగ్లాదేశ్‌లో అనావృష్టి, వరదలకు గురయిన ప్రాంతాలలో ప్రజల కోసం భారతదేశం 50 వేల టన్నుల బియ్యాన్ని పంపింది భారత ప్రభుత్వకార్మిక పునరావాస శాఖమంత్రి శ్రీ కె.ఆర్. ఖాదిల్కార్ యిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలోచెప్పారు.

బంగ్లాదేశ్ సత్వర అవసరాల కోసం భారత్ త్వరలో సమకూర్చనున్న రెండు లక్షలటన్నుల బియ్యంలో ఈ 50 వేల టన్నులు భాగంగా శ్రీ ఖాదిల్కార్ పేర్కొన్నారు.

విమోచనోద్యమ సందర్భంగా యిబ్బందికి గురయిన వారి పునరావాసానికి గృహ నిర్మాణ పరికరాలను రెండు లక్షల ఇండ్లకు భారత్ సమకూర్చి చేస్తుందని ఆయన చెప్పారు.

తెండి గింజలకు, శరణార్థుల పునరావాసానికి సహాయంగా ఋణం క్రింద, గ్రాంటుగాను భారత్ రు 1.66.40 కోట్లను ఇంత వరకు బంగ్లాదేశ్‌కు యిచ్చిందని శ్రీ ఖాదిల్కార్ చెప్పారు.

రు 1.26 కోట్ల విలువగల గృహ నిర్మాణ పరికరాలను అంద చేయడం జరిగింది.

శరణార్థుల పునరావాసంపై భారత్—బంగ్లాదేశ్‌ల జరిపిన సమావేశంలో పాల్గొన్న ఏడుగురు సభ్యులు గల ప్రతినిధి వర్గానికి శ్రీ ఖాదిల్కార్ అధ్యక్షులుగా ఉన్నారు.

బంగ్లాదేశ్ పునరావాస శాఖామంత్రి శ్రీ అమరుజ్జమాన్ కూడా పత్రికా విలేకరుల గోష్ఠికి హాజరయారు.

బంగ్లాదేశ్‌కు కాన్కర్గా లక్ష చీరెలను నష్టయి చేయడానికి భారత్ అంగీకరించిందని ఆయన అన్నారు. నాలుగు కోట్ల రూపాయల విలువగల వస్త్రాలను భారత్ తోడ బంగ్లాదేశ్‌కు అంద చేసిందన్నారు.

గ్రాట్యుయిటీ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

20 నెలల వేతనం చెల్లింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: ప్రస్తుతం గల 15 నెలలకు మారుగా 20 నెలల వరకు గ్రాట్యుయిటీ చెల్లించే పథకం గల బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ప్రయోజనం పొందే వారి వేతన పరిమితిని నెలకు రు. 750 నుండి వేయి రూపాయల మేరకు పెంచింది.

బిల్లుకు ప్రతిపాదించిన సవరణ లన్నింటిని ఉపసంహరించుకోవడం లేదా త్రోసివుచ్చడం జరిగింది.

బిల్లు పై రాజ్యసభలో మూడు గంటలు జరిగిన చర్చకు కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ బాలగోవిందవర్మ సమాధానం చెప్పారు. బిల్లులో గల నిబంధనలు హెచ్చు తగ్గులు లేకుండా ఉన్నాయన్నారు.

అన్ని పక్షాలకు చెందిన సభ్యులు బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. బిల్లుపట్ల హర్షం వ్యక్తపరచారు. పారిశ్రామిక సంస్థలు గ్రాట్యుయిటీ మొత్తాన్ని తగిన అధికారం గల వారి వద్ద డిపాజిట్టు చేయాలని చాల మంది సభ్యులు కోరారు.

పనివారికి తగిన ప్రాతినిధ్యంతో గ్రాట్యుయిటీ బోర్డు ఉండాలని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ బాలచంద్ర మీనన్ కోరారు. సంవత్సరానికి 15 రోజులకు మారుగా సంవత్సరానికి 30 రోజులు వేతనాన్ని గ్రాట్యుయిటీగా చెల్లించాలని జనసంఘం సభ్యుడు శ్రీ డి. తంగెరి సూచించారు. మంత్రి సమాధానం చెప్పిన తరువాత సభవారు బిల్లు ఆమోదించారు.

అధిక ధరలకు ఎరువుల అమ్మకం

విజయవాడలో ఒక డిపో నుంచి సరకు స్వాధీనం

విజయవాడ, ఆగస్టు 8: విజయవాడలోని శ్రీ సత్యనారాయణ ట్రేడర్సు ఎరువులడిపోకు చెందిన 78.500 మెట్రిక్ టన్నుల ఎరువులను ఎరువుల యిన్‌స్పెక్టర్ శ్రీ వై మాధవరావు స్వాధీనం చేసుకున్నారు.

ఈ విధంగా స్వాధీనం చేసుకున్న మొత్తంలో 16.900 మెట్రిక్ టన్నులఎరువును మాత్రం వ్యవసాయశాఖ గోదాములకు తరలించారు. తతిమ్మా మొత్తం ఆంధ్రబ్యాంకు తనఖాలో వున్నందువల్ల వీటిని తిరిగి ఉత్పర్యులు జారీ అయ్యేదాకా కదపరాదన్న హామీ తీసుకున్నారు.

శ్రీకాకుళంజిల్లాలో అనావృష్టి

సోంపేట, ఆగస్టు 8: శ్రీకాకుళం జిల్లాలో అనావృష్టివల్ల నారుమళ్ళు దెబ్బతిన్నాయని పరిస్థితి హృదయవిదారకంగా ఉందని శాసన సభ్యుడు శ్రీ కొత్త పల్లి నరసయ్య పేర్కొంటున్నారు.

చెరువులలో నీరు లేదని మంచి నీటి కరువు కూడా ఏర్పడుతున్నదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొక్కలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కలరా కూడా వ్యాపిస్తున్నదన్నారు. లీడ ప్రజ ఉపాధి కోసం వలస పోతున్నారని శ్రీకాకుళం జిల్లా పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సత్వర సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని కోరారు. (స్వ వి)

భూ సంస్కరణలపై కడపజిల్లాలో అభిప్రాయాలు:

అభ్యుదయకరమయినవే కానీ...

కడప:

పాత కడప పట్టణానికి దగ్గిరనేవున్న ఒక గ్రామము. ఇక్కడ ఒక సంపన్నుడయిన రయితుని కలిసి భూసంస్కరణని గురించి అడిగినప్పుడు, సిద్ధాంతరీత్యా అభ్యుదయకరమయినదే కాని, తీరా అమలుపరచవలసి వచ్చినప్పుడు రయితులు ఎన్నో సమస్యలని ఎదుర్కోవలసి వస్తుంది అన్నారు.

సంస్కరణలమూలంగా రభ్యమయ్యే భూమిని సద్వినియోగం చేస్తూ ఉత్పత్తిని అధికం చెయ్యటానికి అవసరమయిన అవకాశాలు లభిస్తాయా? ఇది నా ప్రశ్న.

భూమి ఉన్నకొద్దీ రయితుకి పరపతి వుంది. తగ్గిన కొద్దీ ఆదాయం తగ్గి పరపతి తగ్గుతుంది. మావంటివారికి ఇటువంటి కష్టాలు వచ్చేట్లుంటే ఇక చిన్న రయితుల సంగతి ఏమిటి? ఉత్పత్తి పెరిగటం ఇక సాధ్యంకాదని పాతకడప భూస్వామి అన్నారు.

* * *

కడప తాలూకాలోని వాకీపురం ఉంది. ఈ పూతాతు ఒకామె భర్తతోపాటు 8 ఎకరాలు కలదారు. స్వయంగా వ్యవసాయంచేస్తూ ఉంటారు.

భూసంస్కరణల వల్ల మిగులు భూమి ఏ వర్గంవారికి పంచిపెడ్తారో తెలియదు. వ్యవసాయంలో అనుభవం కలిగి, భూమిలేని మారీలకు, కవులకు, గుత్తకు వ్యవసాయం చేసుకుంటున్న రయితులకు పంచిపెడ్తే వారు శ్రద్ధతో పొగుబడి చేసుకుంటారు. అట్లా కాక ఏమాత్రం అనుభవం లేని వర్గాలకి పంచకంచేస్తే సంస్కరణ ప్రధానోద్దేశం దెబ్బ తింటూరాని భయపడ్తున్నది.

ఈసారి పంటలు

ఈసారి పంటలు ఎలాగ ఉన్నాయి, అని ప్రశ్నించాను కొంతమంది వ్యవసాయదారులని.—వర్షాలు సరిగా పడలేదు. చేయవలసిన కాలంలో విత్తులు వెయ్యలేదు, పరిస్థితులు బాగా లేవు, అన్నారు ఎందరో.

అంతేకాక వ్యవసాయానికి కావలసిన ఎంతో సామగ్రి ధరలు మిన్నంటి పోతున్నాయి. ఎరువులు పంచే విధానంలో ఎన్నో లోపాలు ఉన్నాయి. కర్రులకి తగిన రాబడిలేదు. నిర్మొహమాటంగా చెప్పాలంటే, సహకార సంఘం బ్యాంకుల అధికారులు పరపతిని రాజకీయాంతోనూ, కులాభి మానాలతోనూ ముడిపెడుతున్నారు. దళారీలవంటి మధ్యస్థుల చేతుల నుంచి పెత్తనం తొలగించాలి—ఇదంతా కాశీపురం ఆమె చెప్పినదానిసారాంశం.

ఒకరకం అభిప్రాయం ఈ మాదిరిగా ఉండగా మరొక దృక్పథాన్ని వెలిబుచ్చారు ఒక మధ్యతరగతికి చెందిన రయితు. ఈయన వ్యవసాయ శాస్త్రంలో పట్టభద్రుడు కూడా.

దేశంలో 80 శాతం వారు గ్రామాలలో ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగులయి సక్రమంగా జీవిస్తారో పెరుగదు. ఇంతదాకా ధనిక భూస్వాముల వర్గమే రాజకీయాలలో అధికారం చలాయిస్తోంది. భూసంస్కరణలకి అడ్డు నిలుస్తోంది. అందుచేత ఈ భూ సంస్కరణ ఎంత త్వరగా అమలు పరిస్తే అంత మంచిది! అయిన అభిప్రాయం ఇదీ ఉంది.

జి. వ. అధ్యక్షుని వాఖ్య

కడప జిల్లాపరిషత్ అధ్యక్షులు భూసంస్కరణలను గురించి వర్ణిస్తూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో భూసంస్కరణ శాసనము ఒక అభ్యుదయకరచర్య అని అన్నారు. కడప జిల్లాను మాత్రం గురించి చెప్పవలసివుంటే ఈ జిల్లాలో మధ్యతరగతికి చెందిన కుటుంబాలు చాల అధికంగా వున్నందువలన వంచకంచేసేందుకు మిగులు భూమి యీ జిల్లాలో వుండదు అని ఆయన అభిప్రాయం.

ఈ జిల్లా తరచు క్షామానికి గురి అవుతున్నందువలన యీసారి కూడ పంటల సక్రమంగా పండుతాయన్న నమ్మకం తమకు లేదని అంటూ, సంపన్న రైతులు కూడా యీ సారి అక్కడ సమస్యలను ఎదుర్కోవలసి వుంటుందని అన్నారు.

రైతుల పరిస్థితి

కేవలం వ్యవసాయముపైనే ఆధారపడి జీవనం చేస్తున్న రైతుల పరిస్థితి దేశం మొత్తం పైన పెరుగ్గా లేదని అన్నారు. వ్యవసాయమేకాక, యితర వృత్తులను చేస్తున్న రైతు కుటుంబాల జీవన పరిస్థితి కొంత పెరుగ్గా వున్నదన్న భావాన్ని వ్యక్తపరుస్తూ, శాస్త్రజ్ఞుడు ప్రధాన వృత్తిగా స్వీకరించి జీవిస్తున్న వారికి సక్రమమైన మార్కెటు ధరల నిర్ణయం మెరుగుగా వాటిపై ప్రభుత్వ అజమాయిషీ అమలుపరిస్తే రైతు జీవన ప్రమాణం పెరిగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం తలపెట్టిన ఏ సంస్కరణ అయినా ఫలవంతం కావాలంటే ప్రస్తుత మున్న పరిపాలనా వ్యవస్థలోని కొన్ని లోపాలను సవరించవలసి ఉంటుందని, బ్రిటీషుహయాంనాటి పరిపాలనా పద్ధతిలో పరిపాలన సాగిస్తే సంస్కరణలు అనుకున్నంత ఫలితాల్ని సాధించలేవని అన్నారు.

బ్యాంకులు

జాతీయం చేయబడిన బ్యాంకులలో రైతులకు బుణాలు సులభంగా లభ్యం కావడం లేదు. యీ జిల్లాలో కొన్ని బ్యాంకులలో రైతులు బంగారు నగలు తాకట్టు పెట్టినా బబాలు తెచ్చుకునే స్థితిలో లేకుండా పోతున్నారని అన్నారు.

—సి. ఆర్. కె భగవానులు

ఆంధ్ర ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 8: ఈ సంవత్సరం మే, జూన్ నెలలలో జరిగిన బి. ఇ. (ఇంటిగ్రేటెడ్) 111, 11 పరీక్షలలో ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఇ. iii (ఇంటిగ్రేటెడ్)

మెకానికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 575 80 97 600 24 26 27 28 30 31 33 36 37 41 42 44 45 49 50 52 55 56 57 58 59 60.

థియరీ

ఎకనామిక్స్: 559 602 04 11 32 39 48 51 54 62 66.

మాథమాటిక్స్ v: 559 602 04 11 14 19 32 39 48 51 54 62 66 67 72.

మాథమాటిక్స్ iv: 559 602 11 21 32 39 48 51 54 62 66 69 70.

ఫిజిక్స్ iii: 559 602 04 11 32 39 48 51 54 62 66 71

స్ట్రెంగ్‌ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్: 559 604 12 14 16 18 23 66 69

ఫ్లూయిడ్ మెకానిక్స్ i: 559 602 04 14 32 39 51 54 62 66

అప్లయిడ్ థర్మొడైనమిక్స్ i: 559 604 19 39 48 51 54 70.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ: 602 11 17 51 54 62.

డిజైన్, డ్రాయింగ్ ఆఫ్ మెషిన్‌మెంబర్స్: 559 79 602 04 11 20 21 23 32 39 46 48 51 54 61 62 66 67

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్‌ఆఫ్ మెటీరియల్స్: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66 67.

అప్లయిడ్‌థర్మొడైనమిక్స్ i: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66 67.

ఫ్లూయిడ్ మెకానిక్స్: 559 79 602 04 11 14 21 32 39 46 48 51 54 61 62 66 67.

వర్క్‌షాప్ ప్రాక్టీస్ iii: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66 67.

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు: 567 605 06 10 22 668—ఎ 670—ఎ

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు ప్రకటన నిలిపి వేయబడింది: 564 65.

బి. ఇ. II (ఇంటిగ్రేటెడ్)

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 51 56 59 66 69 72 73 74 75 79 82 83 91 96 98 99 102 04 05 07 16 17 23 25 29 33 36 37 39 49 50 61 63 65 66 73 74 224 25 26 30 31 32 34 36 39 41 42 43 44 46 48 52 53 54 55 56 57 59 63 64 67 68 82 83 84 85 87 92 93 94 95 99 301 02 04 06 11.

థియరీ

ఇంగ్లీషు ii: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 59 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 78 80 81 86 89 96 97 98 300 05 07 08 09 13 19 41

మాథమాటిక్స్ iii: 52 54 57 58 61 63 64 67 77 84 87 88 89 95 100 01 03 08 12 13 14 19 22 24 27 31 32 35 46 47 48 52 53 55 58 67 68 69 70 83 91 92 96 97 201 02 04 12 13 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 80 81 86 89 96 300 05 07 08 09 13 25 47 51

మాథమాటిక్స్ iv: 52 54 57 58 61 63 64 67 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 57 58 60 67 68 69 70 78 80

మాథమాటిక్స్ iv: 205 07 17 20 27 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 80 81 89 96 97 98 305 07 08 09 13 17 28 33 53

ఫిజిక్స్ ii: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 55 56 57 58 60 67 68 69 70 76 78 213 17 33 37 38 45 49 51 61 65 66 73 77 78 80 81 86 89 96 98 305 08 13 29 35 37 38 47.

కెమిస్ట్రి ii: 52 54 58 61 63 67 72 76 77 87 88 89 95 97 100 01 03 08 11 19 22 24 32 35 42 45 47 48 52 53 56 60 67 68 69 70 95 208 27 33 37 38 45 49 58 61 65 66 73 76 77 78 80 81 86 96 98 300 05 09 26 30 31 32 34 38 49 51.

(ఎ) బిల్డింగ్ డ్రాయింగ్: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 69 76 77 78 80 81 86 88 89 96 300 05 07 08 09 19 39 43.

(బి) మెషిన్ డ్రాయింగ్: 52 57 61 67 72 77 80 84 88 89 97 100 01 03 08 11 12 13 14 19 22 31 42 45 47 48 52 53 54 55 57 58 60 68 69 72 76 80 238 45 49 51 58 61 65 69 76 77 78 86 88 89 96 97 98 300 05 07 08 09

సర్వేయింగ్ i: 52 54 57 58 61 63 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 31 35 42 45 46 47 48 52 53 54 55 57 58 60 67 68 69 70 72 76 80 208 16 27 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

స్ట్రెంగ్‌ఆఫ్ మెటీరియ

వార్తలు - విశేషాలు

ఐసిన్‌స్టీన్ చలన చిత్రోత్సవం

ప్రఖ్యాత ఫిలిం ప్రొడ్యూసరు, డైరెక్టరు అయిన సెర్గి ఐసిన్‌స్టీన్ నిర్మించిన కథా చిత్రాల ఉత్సవం ఆలీన్ సోవియట్ సాంస్కృతిక భవనంలో జరిగింది. ఢిల్లీలోని తిస్వర్ ఫిలిం సొసైటీవారు, సోవియట్ రాయబార కార్యాలయ సాంస్కృతిక విభాగం వారూ కలిసి ఈ చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేశారు.

దీనికి 'పొటెమ్కిన్ యుద్ధ నౌక' 'అక్టోబర్ అలెగ్జాండర్ నెవిస్కీ' అనే చలన చిత్రాలు ఎన్నిక చెయబడ్డాయి.

ప్రఖ్యాత ఫిలిం విమర్శకులు, పత్రికా రచయిత అయిన శ్రీ కిరన్ థహా ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. చలన చిత్ర పరిభాషకు పద సముదాయాన్ని వ్యాకరణాన్ని పుష్టించడమే గాక దాని అర్థాన్ని గురించి భావాన్ని గురించి కూడ పరిశోధనలు జరిపిన నైతాలి కులలో ఐసిన్‌స్టీన్ ఒకరని ఆయన అన్నారు. ఆ ఐసిన్‌స్టీన్ నిర్మించిన పొటెమిన్కి యుద్ధ నౌక అన్న చలన చిత్రం తరువాతికి కూడ ఫిలిమ్ విజ్ఞాన కళలో ఒక పాఠ్య గ్రంథంలాగానే వుంది అని చెప్పారు.

ఆర్డర్ ఆఫ్ లెనిన్ బిరుదు బహూకరించబడిన సెర్గి ఐసిన్‌స్టీన్ 1924లో సమె అన్న చిత్రాన్ని నిర్మించారు.

పొటెమ్కిన్ యుద్ధ నౌక అన్న చిత్రం 1925 లో నిర్మించబడింది. అది ప్రపంచంలోని 10 ఉత్తమ చిత్రాలలోను ఒకటిగా గుర్తించబడింది. 1905 లో (ఫిన్) పొటెమ్కిన్ అనే యుద్ధ నౌకమీద నిబ్బంది చేసిన తిరుగుబాటు దాని ఇతివృత్తం. మ్యాంటేజి టెక్నిక్‌ను ఎంతో నేర్పులో ఉపయోగించి, తొలి రష్యన్ విప్లవ ఉత్సాహాన్ని, దానికున్న గొప్ప పరిధిని ఆయన ఈ వారిత్రక చిత్రంలో ఎంతో చక్కగా చిత్రించడంలో కృత కృత్యులయారు.

అక్టోబర్ అనే చలన చిత్రం మరొక ప్రామాణిక చిత్రం. దీనిలో మానవ జాతి యావత్తుకూ జ్ఞాపకంవుండే మహత్తర అక్టోబర్ విప్లవ సంఘటనలను చిన్న వివరాలతో సహా పెండ తెరమీదికి ఎక్కించారు. లెనిన్ పాత్రను, అక్టోబరు విప్లవంలో ఆయన వహించిన నాయకత్వాన్ని చిత్రించడానికి జరిగిన తొలి ప్రయత్నం అది.

అలెగ్జాండర్ నెవ్‌స్కీ అన్న చారిత్రక చిత్రం 13 శతాబ్దంలో జరిగిన జర్మన్ మత యుద్ధం గురించిన ఇతివృత్తంతో నిర్మించబడింది.

కులమత సామరస్య సాధనకు చిత్రకళ భూషణ

పెద్దకోరు న్యాయమూర్తి శ్రీ కృష్ణస్వామి రెడ్డి సూచన

కులమత సామరస్య సాధనకు చిత్రకళ తోడ్పడగలదని పెద్దకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. కృష్ణస్వామి రెడ్డి తమిళ 6 వ తేదీ సాయంత్రం త్యాగరాయ నగర్‌లోని శ్రీ రామకృష్ణ మిషన్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేయబడిన చిత్రకళా ప్రదర్శనకు ప్రారంభోత్సవ పురుపుతూ సూచించారు. మన భక్తులు, మతాచార్యులు జీవిత లక్ష్యం ఒకటే అన్నదానిని ఆయన చెప్పారు. వైష్ణవ మతాచార్యుడైన శ్రీ రామానుజాచార్యులవారు హరిజనులను చేరదీసి వారికి ఉపదేశం చేసిన సందర్భాలు, హరిజన భక్తులను తమ్ముడు తమ్ముడంటూ ఆలింగనం చేసుకున్న సంఘటనలు రామానుజులవారి చరిత్రలో కొలంలగా వున్నవనీ ఈ రకమైన సన్నివేశాలను చిత్రీకరించటంవల్ల, నేడు దేశంలో కులమత సామరస్య సాధనకు జరగబోతున్న కృషికి గొప్ప దోహదం కలుగుతుందనీ న్యాయమూర్తి తెలియజేశారు.

ఈ చిత్రాలను శ్రీమతి విజయం రాజగోపాల అయ్యంగార్ ఏర్పాటు చేశారు.

శ్రీ రాజగోపాల అయ్యంగార్, ఆరంభంలో అతిథులకు స్వాగతం పలుకుతూ, శ్రీమతి విజయం అయ్యంగార్ అయిదవ ఏటనుంచి వయస్సుకు తగ్గ చిత్రాలు వేస్తూ వచ్చారనీ, ఆమె తీసిన చిత్రాలు చాలామంది మిత్రులు అభిమానుల ఇండ్లలో వున్నాయనీ తెలిపారు.

గడచిన పదిహేను బొమ్మలవల్ల తన 23 వ ఏట నిలిచిపోయిన చిత్రకళా వ్యాసంగాన్ని ఆరు సంవత్సరాల క్రిందట తిరిగి ప్రారంభించారనీ శ్రీ అయ్యంగార్ తెలిపారు. 70 ఏళ్ల దాటిన ఆమె తన కళావ్యాసంగాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

కళకళలో మూడుసార్లు ప్రదర్శించబడిన ఆమె చిత్రాలు పత్రికలలో మంచి పలుపురు ప్రముఖ చిత్రకారులు ప్రశంసించినవనారని తెలుపుతూ చెప్పారు.

శ్రీమతి విజయం అయ్యంగార్ తరగతులు చేసిన చిత్రాలలో వెంకటేశ్వర స్వామి, శ్రీరామ పట్టాభిషేకం, సంప్రదాయ పద్ధతులలో వున్న వివిధ దేవతా చిత్రాలు, ప్రకృతి చిత్రాలు వున్నాయి.

తొమ్మిది సంవత్సరాల ప్రాయంలో వేసిన శ్రీ రవివర్మ మహిళ తెలుపు, నీలపు చిత్రము, శ్రీ కంగా కామకోటి పీఠాధిపతుల వర్ణ చిత్రము ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించినవిగా నిలుస్తూ కేంద్రీకరించి వున్నాయి.

శ్రీ రామకృష్ణ మిషన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. గోపాలన్ ప్రసంగించిన తరువాత శ్రీమతి అయ్యంగార్ పంచిన సమర్పణలు చేశారు.

చలనచిత్ర వార్తలు

శుక్రవారం ప్రారంభం

డబ్బుకు లోకం దాసోహం చిత్రాన్ని నిర్మిస్తున్న మిద్దె జగన్నాథరావు ఎస్.వి.ఎస్. పిక్చర్స్ తరఫున గత శుక్రవారం అనగా ఆగస్టు 4 న ఒక కొత్త సాంఘిక చిత్రాన్ని న్యూటోన్ స్టుడియోలో ప్రారంభించారు. ఈ చిత్రానికి డి. యోగానంద్ దర్శకుడు.

పై చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచయిత. నాయికానాయకులుగా విజయ నిర్మల, కృష్ణ నటిస్తున్నారు. ప్రధానపాత్రలను ఎస్వీరంగారావు, సత్యనారాయణ, రాంమోహన్, రమాప్రభ, పోషిస్తారు. సంగీతాన్ని టి. వి. రాజు, చాయను నంపల్ నిర్వహిస్తున్నారు. తారకరాము విడుదల.

ఈ చిత్రానికిగాను రాజశ్రీ వ్రాసిన డింగర్ డాంగ్ పాటను (సుశ్వరి, బాలసుబ్రహ్మణ్యం) విజయనిర్మల, రాంమోహన్‌పై చిత్రకుడు యోగానంద్ చిత్రీకరించారు. తారకరాము విడుదల.

చిత్రాన్ని అక్టోబరు కల్లా విడుదల చెయ్యదలచినట్లు నిర్మాత జగన్నాథరావు చెప్పారు.

డబ్బుకు లోకం దాసోహం షూటింగు కూడా శరవేగంతో సాగిపోతూంది. ఎన్టీ రామారావు, ఎస్వీరంగారావు, జమున ముఖ్యపాత్రలు ధరించే యీ చిత్రానికి డి. యోగానంద్ దర్శకుడు.

'మహాజ్యం' ఏడు రీళ్లు

రామనిజేతా ఫిలిమ్స్ నిర్మిస్తున్న రామరాజ్యం 7 రీళ్ల తయారైందని నిర్మాత కె.పి. ప్రభాకర్ చెప్పారు. ఈ చిత్రం షూటింగు జూలై 24 నుండి ఆగస్టు 10 వరకు యిన్‌డోర్ కర్రగంలో జరుగుతూ వుందని, యీ షెడ్యూలులో నటీనటులందరూ పాల్గొన్నారని దర్శకుడు బాబురావు చెప్పారు.

ఆగస్టు 19 నుండి 31 వరకు అన్నవరం. బిక్కవోలు ప్రాంతాలో అవుట్‌డోర్ జరపదలచినట్టు, మూడు పాటల చిత్రీకరణ చెయ్యదలచినట్టు బాబురావు వెల్లడించారు.

రామరాజ్యం చిత్రానికి భమిడిపాటి మాటలను, ఘంటసాల సంగీతాన్ని, బుల్‌బుల్ చాయను నిర్వహిస్తున్నారు. ప్రధాన పాత్రలను జగయ్య, గుమ్మడి, రాజబాబు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, కె.వి. చలం, సావిత్రి, చంద్రకళ, సూర్యకాంతం పోషిస్తున్నారు. ఒక ముఖ్యభూమికను ఎస్వీరంగారావు గొప్పగా ధరిస్తున్నారు.

జ్యోతి సంపిణీ సంస్థకు మూడు విజయవంతమయిన చిత్రాలనిచ్చిన రామవిజేత సోదరులు తమ నాల్గవ దాన్ని లక్ష్మికి అప్పగించారు.

ఆదివారం గానం

విశ్వభారతి ప్రొడక్షన్స్ వారి ప్రొడక్షన్. నెం.2కి సంబంధించిన మొదటిపాట రికార్డింగు గత ఆదివారం అనగా ఆగస్టు 6 న విజయాగార్డెన్ థియేటర్లో జరిగింది.

కవి ఆరుద్ర వ్రాసిన పాటను, చలపతిరావు సంగీతసారథ్యంలో సుశీల పాడింది. ఈ చిత్రం షూటింగు సెప్టెంబరు 1 న హైదరాబాదు సారథీ స్టుడియోలో ప్రారంభం అవుతుందని, నిర్మాత రాధాకృష్ణమూర్తి చెప్పారు.

పై చిత్రానికి బొల్లిముంత సంభాషణలను, సెర్గిరాజు చాయను, చలపతిరావు సంగీతాన్ని, శ్రీహరిరావు కూర్పును, జి.వి. సుబ్బారావు కళను నిర్వహిస్తున్నారు. కాథానాయకుడి పాత్రను రక్కినేని పోషిస్తున్నారు. నాయికగా లక్ష్మి నటిస్తుంది. సుపుత్రుడు తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో తయారయ్యే చిత్రం యిది. ముఖ్యభూమికలను గుమ్మడి, లంజిలిదేవి కృష్ణంరాజు, సూర్యకాంతం, రాజబాబు, రమాప్రభ, ధరిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా ఒక కొత్తనటి పరిచయం అవుతుంది. ఆమె పేరు జయకౌశల్య. ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు. నవయుగ విడుదల.

'విజేత' ఖాయం

అయింది

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ హనీమూన్ కలర్‌లో నిర్మిస్తున్న విజేతకి అసంఖ్యాక పాఠకులు కోర్కెననుసరించి అదే పేరునుభాయ పరచినట్టు దుక్కిపాటి మధుసూధనరావు చెప్పారు. అక్కినేని—వాణిశ్రీ ప్రధాన పాత్రలను పోషిస్తున్న యీ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

'వింత దంపతులు'లో జమున, కృష్ణంరాజు.

పేరరాజు చిత్రంలో నటరాజు విజృంభణ

త్రివేణి ప్రొడక్షన్సు నిర్మిస్తున్న బడి పంతులు చిత్రం దాదాపు పూర్తి అయింది పి. పేరరాజు తయారుచేస్తున్న ఈ చిత్రంలో నటరాజు ఎన్.టి.రామారావు నటన నభూతో నభవిష్యతి లాగా వుంది. ఇటీవల విడుదలైన రామారావుగారి చిత్రాలకి, బడిపంతులు చిత్రానికి ఎంతో వ్యత్యాసం వుంది. సామాజిక జీవితంలో వ్యక్తియొక్క జీవనమార్గానికి వోనమాలతో నాందిపలికి మహనీయుడే వోడి పంతులు. అట్టి బడిపంతులు పాత్రను తన గట్టి నటనతో ఒకవట్టు బట్టినట్టు తెలుస్తుంది. గురువత్నిగా అంజలిదేవి నటన బడిపంతులుకు సాటిగా వుంటదంటున్నారు.

బాలబాలికల్ని, పండితపామరుల్ని, ప్రతి ఒక్కరిని ఆకర్షించే చక్కటి కుటుంబ ఇతివృత్తం కథాంశంగా గల చిత్రమే బడిపంతులు. ఈ చిత్రానికి డి.వి. నరసరాజు మాటలను, కె.వి.మహాదేవన్ సంగీతాన్ని, కె. యస్. ప్రసాద్ చాయాగ్రహణాన్ని, యస్. కృష్ణారావు కళను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు.

యువతరంలో తనకంటూ ఒక ప్రత్యేక పద్ధతిని పెట్టుకొని, ప్రేక్షక జనరంజకంగా కథను పాగించే వేర్పును బడిపంతులు చిత్రం మరో మెట్టు పైకి తీసుకెళ్తుంది. ఈ చిత్రంలో కన్పించే ప్రధాన పాత్రలను నాగభూషణం, రామకృష్ణ, కృష్ణంరాజు, రాజబాబు, ఆలు రామలింగయ్య, జయంతి, విజయలలిత, పద్మిని, రాధాకుమారి పోషిస్తున్నారు.

పై చిత్రాన్ని సెప్టెంబరు 15న పూర్ణాపిక్చర్సు విడుదల చేస్తారు.

'ఇల్లు—ఇల్లాలు'లో వాణిశ్రీ, గుమ్మడి

'దేశోద్ధారకులు'లో ఎస్వీ రామారావు, శుభ.

సినిమా డైరీ

విశ్వభారతి ప్రొడక్షన్స్ వారి మొదటి పాటను ఆగస్టు 6 న గార్డెన్ థియేటర్లో రికార్డింగు చేయించారు, చలపతిరావు.

శ్రీ రమణచిత్ర ఇంటర్నేషనల్ 'దేవుడమ్మ' పాటను ఆగస్టు 7 న జెమినీలో రికార్డింగు జరిపించారు, సత్యం.

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ 'పాపం పసివాడు' రీ—రికార్డింగు ఆగస్టు 4 న జెమినీలో ప్రారంభమైంది.

డి. బి. ఎస్. ప్రొడక్షన్స్ 'అబ్బాయిగారు—అమ్మాయిగారు' రీ—రికార్డింగు ఆగస్టు 5 న విజయాగార్డెన్‌లో ప్రారంభమైంది.

శ్రీ సంజీవి మూవీస్ 'నీతి నిజాయితీ' చిత్రం ఆగస్టు 11 న శ్రీ ఫిలిం ద్వారా విడుదలవుతుంది. సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

'సండంటి కాపురం' చిత్రం విజయవాడలో యిప్పటికీ హౌస్‌ఫుల్‌గా నడుస్తుంది.

ఎస్. వి. ఎస్. పిక్చర్స్ కొత్తచిత్రం షూటింగు ఆగస్టు 4 న న్యూటోన్‌లో ప్రారంభమైంది. డి. యోగానంద్ దర్శకుడు.

అమ్మాయి వేషాలు వేసి, దర్శకుడయిన రామచంద్రరావు

నేడు దర్శకునిగా వెలుగొందుతున్న ఒక వ్యక్తి తన బాల్యంలో అడవేషాలు వేసే పేరు పొందారు. ఆ వ్యక్తిది కోనసీమ. చదివింది మదరాసులో. బి. ఏ. ఆనర్స్ డిగ్రీని సంపాదించాడు. ఆయన ఎవరో తెలుసా? ఆనే విజయవంతమైన చిత్రాలను సృష్టించిన వి. రామచంద్రరావుగారే.

బుచ్చిమ్మకి మెడల్

ప్ర : స్త్రీ వేషాల్లో మీకు నచ్చిన పాత్ర, ప్రేక్షకులు మెచ్చిన పాత్ర ఏది?

రా : కన్యాశుల్కంలో బుచ్చిమ్మపాత్ర. ఆ పాత్రలో బాగా నటించినందుకు సి. ఆర్. రెడ్డిగారు నాకు స్వంత పరకం బహూకరించారు.

ప్ర : మీరు కళాశాల నాటకాల్లో పాల్గొనేవారా?

రా : సుచరిత కాలేజీలో జరిగే తెలుగు నాటకాల్లో చాలా వాటిని డైరెక్ట్ చేసే వాడ్ని.

ఒకసారి వచ్చిరుప్పాన్ కళాశాలలో నాటక పోటీలు జరిగాయి. ఆచార్య ఆత్రేయ వ్రాసిన అంతర్యుద్ధం నాటకాన్ని నేను డైరెక్ట్ చేశాను. నాకు ఉత్తమ దర్శకుడి బహుమతి లభ్యమైంది.

చాణక్య శిష్యరికం!

ప్ర : సినిమాల్లో మీ ప్రవేశం ఎలా సంభవించింది?

రా : అంతర్యుద్ధం వీక్షించిన తాపీ చాణక్యగారు నన్ను తన సహాయకుడిగా తీసుకొన్నారు. రోజులు మారాయికి పని చేశాను.

కొన్నాళ్ళు చాణక్యవద్ద శిక్షణ పొందాను. నాలోని స్ఫూర్తిను వీరమాచనేని మధుసూదనరావు గుర్తించారు. నన్ను ప్రముఖ నిర్మాత డూండీశ్వరరావుకు పరిచయం చేశారు. నా సినిమా జీవితానికి సమగ్ర స్వరూపం రావడానికి కారకులైన చాణక్య, మధుసూదనరావుగార్లను నే నెన్నడూ మరచిపోను.

"మరపురాని కథ"

ప్ర : మీరు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం ఏది?

రా : మరపురాని కథ. నాకు ధైర్యాన్ని ఉత్సాహాన్ని కలిగించారు, డూండీ. ఈ చిత్రంలో నాయిక పాత్రను వాణిశ్రీ పోషించింది. ఆమె నిర్వహించిన మొదటి క్లిష్ట పాత్ర కూడా అదే.

మరపురానికథ సమయంలోనే స్వర్గీయ వెల్లూరు కాంతారావు అసాధ్యుడు దర్శకత్వ భారాన్ని నాకు అప్పగించారు. పైన చెప్పిన రెండు చిత్రాలు విజయదుందుభి మ్రోగించాయి. పరిశ్రమలో నా కొక హోదాను కలగచేశాయి.

ప్ర : మీ దర్శకత్వంలో వెలువడ్డ చిత్రాల్లో మీకు నచ్చిన వెన్ని?

రా : మరపురాని కథ, అసాధ్యుడు, అప్పదమ్ములు, చిత్రాలు నాకు పరిపూర్ణ తృప్తి నిచ్చాయి.

కొత్తకోసం తాపత్రయం

ప్ర : కొత్త వాళ్లను ప్రోత్సహించే మనస్తత్వం మీకు లేదా?

రా : ట్యాలెంటువున్న కళాకారులు వస్తే తప్పక ప్రోత్సహిస్తాను. పైగా నేను కొత్త కోసం అన్వేషించే వ్యక్తుల్లో ఒకడ్ని. నేను దర్శకత్వం వహించిన చిత్రాల్లో ఏదేని కొత్త ప్రయోగం చేస్తూనే వుంటాను.

ప్ర : ప్రస్తుతం మీరు దర్శకత్వం నెరపుతున్నఅమీ చిత్రా లెన్ని ? వాటిపై అభిప్రాయం ఏమిటి?

సరికొత్త ప్రయోగం

రా : అబ్బాయిగారు—అమ్మాయిగారు. ఇది చక్కటి చిక్కటి కథాంశంగొన్న కుటుంబ చిత్రం.

పాపం పసివాడు తెలుగు చిత్ర రంగంలో సరికొత్త ప్రయోగం అని చెప్పగలను. నాకు యీ చిత్రాన్ని డైరెక్ట్‌చేసే అవకాశాన్ని కలిగించిన నిర్మాత పూర్ణచంద్ర రావుకు ఎన్నటికీ ఋణపడివుంటాను. కారణం యిదొక కొత్త రకమైన కథ.

నిర్మాత సాహసం!

పసిబాలుడు, కుక్కపిల్ల ముఖ్య సన్నివేశాల్లో, అగుపించే యీ చిత్రం నిర్మించడం అంటే మాటలా? ఖర్చుకు వెనకాడకుండా, ఫీలిం వేస్టు అయినా బాధ పడక, నాకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని యిచ్చి, ఆమకున్న ఎఫెక్టు వచ్చేంతవరకు వినుగు పడకుండా వుండిన పూర్ణచంద్ర రావును అభినందించడం నా కనీస ధర్మం. దర్శకుడిగా నాకు యీ చిత్రం మంచి పేరును తేగలదన్న నమ్మకం వుంది. కొత్తదనాన్ని ఆదరించే ప్రజలకు యీ చిత్రం సంపూర్ణ ఆనందాన్ని యివ్వగలదన్న ఆశ నాకుంది.

ఎడారిలో షూటింగు

ప్ర : రాజస్థాన్ దృశ్యాలు ఎలా వచ్చాయి?

రా : అదొక పెద్ద ఎడారి. ఎటుచూచినా జన సంచారం కనిపించదు. భూమ్యాకాశాలు ఒకటైనాయా అన్న భ్రమను కలిగిస్తుంది.

అక్కడ నీళ్లు ఉన్నట్టు కనిపించేది. తీరా వెళ్లిచూస్తే ఒట్టి యిసుక మాత్రమే ఉండేది. నీళ్లకోసం డబ్బును వెదజల్లారు, పూర్ణచంద్రరావు.

విమానం కూలింది!

పసివాడు, కుక్కతోబాటు వంటరిగా ఎడారిలో అనేక భయంకర చుగాల నడుమ షూటింగులో పాల్గొనడం అంటే సామాన్యమైన విషయమా? ఎడారిలో యినకపోయి అంటాయి. ఒక సారి పసివాడు కళ్ళపోయే దృశ్యం ఒకటుంది. ఆ పసివాడు, విమాత్రం ఆజాగ్రత్తపడినా, కళ్ళపోయి వుండేవి. అలాగే హైనా అనే జంతువు కుర్రవాడిమీదబడే దృశ్యం చిత్రీకరించాం. విమాత్రం అశ్రద్ధ చేసివుంటే, పిల్లవాడి పని గోవిందా అయివుండేది. ఎడారిలో విమానం కూలిపోయే దృశ్యం చిత్రీకరించాం. దీనికోసం లక్ష రూపాయలు విలువచేసే విమానం కొని, కాల్చడం జరిగింది. ఇసుక తుఫానులో ఒక పాటను చిత్రీకరించవలసి వచ్చింది. ఆ తుఫాను ఎడారిలో గాలివేగం, ఆ సమయంలో వచ్చే శబ్దం లన్నీ కూడా చిత్రీకరించాం.

మేము ఏ సమయంలో ఏది కావాలన్న అందించేవారు నిర్మాత పూర్ణచంద్రరావు. మేము ఎడారిలోనున్నా, సంతోషంతో వున్న అనుభూతిని కలిగించాయి, ఆయన మంచి, మర్యాదలు.

విధి వాత తప్పించగలమా?

ప్ర : పాపం పసివాడు కథనుటూకీగా చెప్పగలరా?

రా : ఆనంద భవనం సంతానం లేక దిగులు పడుతున్న తరుణంలో భగవంతుడు కరుణించి, ఆ యింటి యిల్లాలు జానకమ్మకి బంగారంలాంటి కుమారుడ్ని వరంగా యిస్తాడు. లేక లేక పుట్టిన తనయుడ్ని అల్లారు ముద్దుగా, అపురూపంగా పెంచుతుంటారు తల్లి, తండ్రులు.

విధి వారి జీవితాలతో ఆడడం ప్రారంభించింది. సదేండ్ల బాలునికి క్షయను రప్పించింది. దాని పర్యవసానంగా పసివాడు స్విజర్లాండ్ పయనం గావడం చెల్లిన విమానం తూలి, కాలడం, నడి ఎడారిలో పసిబాలుడ్ని ఆవాహ గావడం, అనేక కష్టాలకు గురిగావడం —యిదీ కథ.

ప్ర : చివరకి ఆ పసివాడు తల్లి దండ్రులను చేరుకుంటుడా?

రా : అదే సస్పెన్సు. అది ప్రజలు చిత్రం చూసినప్పుడే తెలిస్తేనే బాగుంటుంది. కొత్తదనాన్ని కాంక్షించే ప్రేక్షకులకు యీ చిత్రం నచ్చుతుంది అన్న నమ్మకం నాకు ఉంది.

—శ్రీనివాస్



వి. రామచంద్రరావు.

అమెరికన్ 'స్కైలాబ్' ప్రయోగంలో భారత్‌తో సహా 17 దేశాల శాస్త్రజ్ఞులకు అవకాశం

అమెరికా 1973 లో ఎనిమిది నెలపాటు జరుపనున్న 'స్కైలాబ్' అనగా అంతరిక్ష ప్రయోగశాల ప్రయోగంలో దానినుంచి లభించే సమాచారంతో జరిపే భూమి పరిశీలన ప్రయోగాలలో పాల్గొనటానికి భారత్ సహా 17 దేశాల శాస్త్రజ్ఞులను అమెరికా జాతీయ వ్యోమసంస్థ 'నాసా' ఎంపిక చేసింది.

అమెరికన్ శాస్త్రజ్ఞులు 83 మందీ, 16 దేశాలకు చెందిన మరొక 23 మంది ఇదివరకే శాస్త్రజ్ఞులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దీనిలో పేర్కొంతా కూడా ఒక్కొక్కరు ఒక్కొక్క బృందానికి అధ్యక్షుడు వహిస్తూంటారు గనుక వీటిలో పాల్గొనే మొత్తం శాస్త్రజ్ఞుల సంఖ్య ఈ సంఖ్యకు కొన్నిరెట్లు వుంటుంది.

ఈ భూమి పరిశీలన ప్రయోగాలు స్కైలాబ్ పథంలో ఒక ప్రధానాంశం. వైద్యం, జీవశాస్త్రం, భూగోళశాస్త్రం, భౌతికశాస్త్రం వంటి కొన్ని రంగాలలో ఈ స్కైలాబ్ ద్వారా జరిపే ప్రయోగాలకు అధ్యక్షత వహించే వారిని ఇంకా ఎన్నుకోలేదు. సైన్సు, టెక్నాలజీ లజీ పరిశోధనలు జరపటం ఒక్కటే ఈ స్కైలాబ్ ప్రయోగ ధ్యేయం.

భూమిపరిశీలన ప్రయోగాల నిమిత్తం సమాచారాన్ని స్కైలాబ్‌లో ఉండే వ్యోమగాములు సేకరిస్తారు. ఈ సేకరణకు కావలసిన శాస్త్ర పరికరాలు స్కైలాబ్‌లో అమర్చే భూనిష్పత్తి వనరుల ప్రయోగ పేటికలో ఉంటాయి. భూమిని దృశ్య, అదృశ్య కాంతిలో ఏకకాలంలో పరిశీలించే అయిదు ఎలెక్ట్రానిక్ పరికరాలు ఉంటాయి.

వ్యవసాయం, అటవీ సంరక్షణ, మత్స్య పరిశ్రమ, వాతావరణ కాలుష్య నియంత్రణ ఖనిజ అన్వేషణ, అనావృష్టి, అతివృష్టి పరిస్థితులు ఆయువు వంటి రంగాలకు ఈ సమాచారం, స్కైలాబ్‌లో నుంచి తీసే ఫోటోలు తోడ్పడవచ్చు. ఈ స్కైలాబ్‌లో ఉండే పరికరాలు 1972, జూలై 23 న అమెరికా ప్రయోగించిన ఇ ఆర్ టి ఎస్—ఏ ఉపగ్రహంలో అమర్చిన వాటివంటివే. అది భూనిష్పత్తి వనరుల టెక్నాలజీ ఉపగ్రహం. ఇటువంటిది మరొకటి 1973 లో ప్రయోగిస్తారు.

భూవనరుల పరిశీలనకు మరింత ఆధునికమైన పరికరాలను, పద్ధతులను పరిశీలించటానికి స్కైలాబ్‌లోని ఈ భూవనరుల పరికరాల పేటికను రూపొందించారు. ఈ పరికరాల అనంతరం వీటి భూవనరుల అన్వేషణ ఉపగ్రహాలలో పెట్టి పంపిస్తారు.

అమెరికా వెలుపల, ఇతర దేశాలలో 23 బృందాలవారు నిర్వహించే ప్రయోగాలలో ఒకదానికి అహమ్మదాబాదులోని ఇండియన్ స్పేస్‌రిసర్చ్ ఆర్గనైజేషన్ భారత వ్యోమ పరిశోధనసంస్థకు చెందిన డాక్టర్ పి. ఆర్. పిషారోటి ఆధ్వర్యం వహిస్తారు. దేశంలో సహజవనరుల నిర్వహణ మరింత సమర్థంగా జరపటానికి ఈ ప్రయోగాల ఫలితాలు ఉపయోగపడతాయి.

పంటలలో మార్పులను కనిపెట్టటానికీ, అటవీ సంపద పరిశీలనకు ఉపయోగపడే ప్రయోగాలను ఒక ఇరానియన్ శాస్త్రవేత్త చేస్తారు.

పంటల తెగుళ్లను, పురుగువల్ల పంటచేలకు జరిగే నష్టాలను కనిపెట్టే అరు వేరు వేరు రకాల ప్రయోగాలను ఇజ్రేయిలీ శాస్త్రవేత్త ఒకరు జరుపుతారు.

అమెరికన్ శాస్త్రజ్ఞులు కొందరు ఇతర దేశాలకు ఉపకరించే కొన్ని ప్రయోగాలు చేస్తారు.

ఈ స్కైలాబ్‌వల్ల లభించే సమాచారాన్ని, భూవనరుల పరిశీలన ఉపగ్రహంవల్ల లభించే సమాచారాన్ని విమానాల నుంచి, నేలమీద ఉండి జరిపే పరిశోధనలవల్ల తెలిసిన సమాచారంతో కలిపి పరిశీలిస్తారు. ఈ శాస్త్రవేత్తలకు చేతనాలను నారివారి సంస్థలు చెల్లిస్తాయి. అయితే, నాసా వీరికి ఉచితంగా ఆస్కైలాబ్ తదితర ఉపగ్రహ సమాచారాన్ని అందజేస్తుంది.

స్కైలాబ్ మూడు గదుల ఇంటిపైజులో ఉంటుంది. కేప్‌కెనెడీ (ఫ్లారిడా) నుంచి వ్యోమగాములు లేకుండా 1973 ఏప్రిల్ 30 న తేదీన ప్రయోగిస్తారు. ఆ తరువాడు ముగ్గురు వ్యోమగాములను ఒక అపోలో వ్యోమనౌకలో పంపిస్తారు. భూమి చుట్టు తిరుగుతూ ఉండే స్కైలాబ్‌లోకి ఈ ముగ్గురినీ అపోలో నౌక చేరవేస్తుంది. వారు స్కైలాబ్‌లో 28 రోజులపాటు ఉండి ఆ తరువాత తిరిగి వస్తారు.

వీరు తిరిగివచ్చిన రెండు నెలల అనంతరం మరొక బృందం వెళ్ళి స్కైలాబ్‌లో 56 రోజులు ఉండి పరిశీలనలు జరిపి తిరిగిరావాలి. ఆ తరువాత ఒక నెలకు మూడో బృందాన్ని పంపిస్తారు.

స్కైలాబ్‌లో నుంచి భూమిని గురించి జరిపే ప్రయోగాల సమాచారాన్ని దక్షిణ డకోటా రాష్ట్రంలో సియోక్స్ ఫాల్స్‌లో ఉన్న సమాచార కేంద్రంలో పదిలపరుస్తారు. ఈ భూవనరుల సమాచార కేంద్రం అమెరికా అంతరంగికశాఖ ఆధ్వర్యాన ఉన్నది. సాగర, వాతావరణం సమాచారాన్ని మాత్రం అమెరికా జాతీయ సాగర, వాతావరణ సమాచార కేంద్రంలో ఉంచుతారు. ఇది న్యూచులాండ్ (మేరీలాండ్)లో ఉన్నది. కోరినవారికి ఈ కేంద్రాలు సమాచారాన్ని, ఫోటోలను అందజేస్తాయి. కాపీ తీయటానికి అయ్యే ఖర్చు వెలిసే చాలు.



తల నొప్పా? అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందాడు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను'. అని ఆతను అంటాడు.

బలీయమైనది ఎందువలనంటే వ్రవంచమంతలా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి వత్వర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకు గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, పడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

4 పళ్లాలుగల పొట్లం

రోగ్యంగా వుండేం
మూర్ధరి కుణ
డా రాయ్
Govt Rega
పెక్స్ స్పెషల్స్
(గుప్త రోగ నివారణ నిపుణులు సంప్ర
దింపు వేళలు: ఉ 8 1, సా.4 9.30
రాయ్ మెడికల్ హాల్
ఆలంకార్ థియేటర్ ఎదురు, విజయవాడ 3
ఫోన్ : 74658

చర్మ వ్యాధులు — అతిమూత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎగ్జిమా, చర్మంపై చిట్లుట రసికారుట స్పోరిసిస్ స్పర్శజ్ఞానం లేకపోవుట సిద్ధఔషధములు శాశ్వత నివారణనిస్తుంది. అతిమూత్రవ్యాధి : దీర్ఘకాలంగా యీ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి, స్వస్థత పొందవచ్చును. మూడు నెలలో శాశ్వత నివారణ పొందవచ్చును. మా సిద్ధఫిజియన్‌ను ఈక్రింది కేంద్రములలో కలుసుకుని మందులు తీసుకొనవచ్చును. 30 దినములు కోర్సు ఆవుషధము రు. 75/—

సంప్రదించువేళలు: ప్రతిదినం ఉ.9 నుండి మ. 12 & మ.2 నుండి సా: 5 వరకు.

10,11 ఆగస్టు—హైదరాబాద్—తాజ మహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు.
12 ఆగస్టు—విజయవాడ— మోడరన్ కేఫ్, గుమ్మడి పేట.
13 ఆగస్టు—మచిలీపట్నం—ఇంద్రభవన్
14 ఆగస్టు—తాడేపల్లిగూడెం—శాంతి నివాస్ హోటల్.
15 ఆగస్టు—కాకినాడ— ఉడిపి లాడ్జి.
16 ఆగస్టు—రాజమండ్రి— శాంతినివాస్ లాడ్జి.
17 ఆగస్టు —ఏలూరు —మధులత హోటల్.
19 ఆగస్టు—గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్.
20 ఆగస్టు — చీరాల — జీవన్ లాడ్జి.
21 ఆగస్టు — ఒంగోలు — హోటల్ అభిలాష్
22 ఆగస్టు —నెల్లూరు —కోమలలాడ్జి.
23 ఆగస్టు — తిరుపతి హోటల్ భీమాస్.

ANANDA VAIDYASALA
PALANI (Tamilnadu)

మావో తర్వాత చౌ నాయకత్వాన సమష్టి నాయకత్వం ఏర్పడే సూచన

లండన్, ఆగస్టు 8 : మావో అనంతరం చైనాలో ప్రధాని చౌఎన్—లై నాయకత్వాన సమిష్టి నాయకత్వం అధికారం చేపడుతుందని, పెకింగ్ నుంచి నిన్న పాశ్చాత్యదేశాల దవుత్యవర్గాం వారు తెలియ జేశారు.

సోవియెట్‌పద్ధతి సమిష్టి డైరెక్టరేట్‌ను రూపొందించి, అధికారస్వీకరణకు తగినట్లుగా దానిని తీర్చిదిద్దడం జరుగుతున్నది.

లిన్‌పియావోపరే మావో "వారసుడు"గా ఒకనాయకుని నియమించడం జరగదని గట్టిగా తెలుస్తున్నది. అధికారం హస్తగతంచేసుకోవడానికి కుట్రచేశాడన్న ఆరోపణపై రక్షణమంత్రి లిన్ పియావోను గత నవంబర్ సంవత్సరం నుంచి తొలగించడం జరిగింది.

ప్రస్తుతం దేశ వ్యవహారాలన్నింటినీ ప్రధాని చౌ ఎన్—లై నిర్వహిస్తున్నారు. లేదా కనీసం చైనా దైనందిన వ్యవహారాలలో కీలక పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఆయన మావో ఏకైక వారసుడుగా చైనాలో భావించడంలేదని పాశ్చాత్య దవుత్య వర్గాలవారు తెలిపారు.

చైనా విధానాన్ని నిర్ణయించే తిరుగులేని పాలకుడుగా మావో కొనసాగుతున్నప్పటికీ ఈ వరకే ఒక రకమైన పార్టీ సమిష్టి పాలన చైనాలో అమలులో వున్నదని చెప్పబడుతున్నది.

పరిణామం సజావుగా జరిగి, అధికారం బదిలీ అయ్యేందుకు సమిష్టి నాయకత్వం ఉద్దేశించబడింది.

—:o:—

కాంగ్రెసులో చేరికకు బీహార్ పి. ఎస్. పి. నిర్ణయం

పాట్నా, ఆగస్టు 8 . కాంగ్రెసు పార్టీలో విలీనం చెందాలని ప్రజా సోషలిస్టు పార్టీ బీహార్ విభాగం నిన్న నిశ్చయించుకున్నది.

పార్టీ రాష్ట్ర, సంఘ సభ్యులు, జిల్లా, పార్టీల కార్యదర్శులు, శాసన సభ్యులు, కొందరు ముఖ్య సభ్యులు మూడు రోజులపాటు సమావేశమై చర్చలు జరిపిన తరువాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్ నరేశ్‌సింగ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

విలీనానికి ఆమోదం తెల్పుతూ చేసిన తీర్మానం బి.సి.సి.సి. అధ్యక్షుడ శ్రీ విద్యాకర్‌కు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ బి. పి. ఠాకూర్ నేడు తెల్పారు.

సుమారు 25 వేల మంది పి. ఎస్, పి. సభ్యులు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరుతారనికూడా ఆయన చెప్పారు.

ఆంధ్ర బి. ఇ. పరీక్షా ఫలితాలు

(4వ పేజీ 5తరువాయి)

84 87 88 89 95 97 100 01 03 08 11 13 14 19 22 24 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 227 33 37 38 45 49 51 58 61 65 69 73 76 77 78 80 81 86 88 89 96 300 05 07 08 09 13 19

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ : 54 57 58 61 63 64 67 80 84 88 89 95 97 100 01 03 08 11 12 13 19 22 31 32 35 45 47 53 60 68 69 70 72 82 211 13 18 27 33 37 38 45 49 51 58 61 65 66 76 77 78 80 81 86 88 89 96 300 05 08 09 17 19 23 27 42 51 53

(ప్రాక్టికల్స్)

ఫిజిక్స్ ii : 52 54 57 61 63 64 67 76 77 80 84 87 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 31 32 35 42 45 46 47 48 53 54 55 56 57 58 67 68 69 70 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 73 76 80 81 86 89 96 98 305 07 08 13 17 19

కెమిస్ట్రీ ii : 52 54 57 58 61 64 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 0811 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 53 54 55 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 69 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

సర్వేయింగ్ i: 52 54 57 58 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 45 49 51 58 61 66 76 77 78 80 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

వర్క్‌షాప్ ప్రాక్టిస్ i: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 69 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

ఈ దిగువ నంబర్లు ఫలితాలు తరువాత ప్రకటించబడును : 55 60 62 65 68 71 85 86 90 92 93 109 10 18 20 21 34 38 41 43 44 51 62 64 71 81 84 86 87 88 90 93 94 98 99 200 10 14 15 19 21 22 250 310 48 50

పాక్ నిర్బంధించిన 6770 మంది భారతీయ పౌరులు

త్వరలో విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : గత డిసెంబరు మాసంలో భారత—పాక్ యుద్ధకాలంలో పాకిస్తాన్‌లో నిర్బంధించిన 6770 మంది భారతీయ పౌరులను త్వరలో స్వదేశానికి పంపడం జరుగుతుందని ఇస్లామాబాద్ లో విడుదలైన అధికార ప్రకటన పేర్కొన్నది.

వీరిలో 270 మందిని ఆగ్రప్రాంతాలలో అరెస్టు చేశారు. మిగతావారు యుద్ధం జరుగుతున్నప్పుడు పాకిస్తాన్ సందర్శిస్తున్నవారు.

ఈ భారతీయులను ఏ రోజున, ఏచోటి వద్ద విడుదలచేసేది త్వరలో ప్రకటించడం జరుగుతుందని కూడా పాకిస్తాన్ రేడియో తెల్పింది.

—:o:—

సింధ్‌లో విద్యార్థులచే పాలిటెక్నిక్ లెక్చరర్ హత్య

కరాచీ, ఆగస్టు 8 : హైదరాబాద్(సింధ్) లోని ఒకపాలిటెక్నిక్‌సంస్థ లెక్చరర్‌ను, ఆయన విద్యార్థులు నిన్న కొట్టిచంపారని యిక్కడ తెలియవచ్చింది.

హైదరాబాద్ వైద్యకళాశాలలో యిటీవలి "దవర్జన్యకాండ"కు నిరసనగా ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు లెక్చరర్లపై దాడి చేయగా' వారిలో ముగ్గురు తప్పించుకున్నారు.

రిక్రూట్ మెంటు ఉద్యోగ కల్పన విధానం అవసరంలో వున్నవారికి ఉపయోగించేదిగా వుండాలి

హిందూస్తాన్ వాణిజ్యమండలి వార్షికసమావేశంలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం సూచన

మద్రాసు, ఆగస్టు 7 : ఉద్యోగం అవసరమైన వారికి ముందు ఉద్యోగం లభించేయడం రిక్రూట్‌మెంటు, ఉద్యోగ కల్పన విధానంగా వుండాలని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న ఇక్కడ చెప్పారు.

హిందూస్థాన్ వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, అసంఖ్యాకంగా వుంటున్న నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలంటే కార్మికశక్తి ప్రధానమైన పరిశ్రమలకు ప్రారంభించాలని, ఇందుకోసం సరియైన ఉద్యోగకల్పన విధానం అవసరం అని ఆయన అన్నారు.

ఇటీవల ప్రభుత్వరంగం చైపు మొగ్గు ఎక్కువగా వుంటున్నదనే మండలి అధ్యక్షుని విమర్శకు సమాధానం ఇస్తూ, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రయివేటురంగం, ప్రభుత్వ రంగం రెంటికీ అభివృద్ధి అయ్యే అవకాశాలు వుంటాయనీ, ఆర్థిక అవసరాలను బట్టి మాత్రమే ప్రయివేటురంగాన్ని అదుపులో పెట్టడం జరగాలనేది తమ అభిప్రాయమని, అయితే కొన్ని పరిశ్రమల విషయంలో సిద్ధాంత సంబంధమైన అవసరం కూడా ఏర్పడవచ్చునని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు.

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగానికి ఆధిపత్యం వుండాలని అనుకుంటున్నప్పటికీ ఇంకా అనేక సంవత్సరాలవరకు ప్రవేటు రంగానికి పూర్తి అవకాశం వుండగలదని ఆయన చెప్పారు. లైసెన్సులకోసం వచ్చిన దరఖాస్తులను శీఘ్రంగా పరిష్కరించే నిమిత్తం ప్రత్యేకంగా ఒక కాబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

ధరల పెరుగుదల గూర్చి ప్రస్తావించి ధరలను అదుపులో వుంచటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ కేంద్రమంత్రి ఇలా అన్నారు :

వ్యవసాయం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. వ్యవసాయోత్పత్తి రేటు తగ్గినందువలన ఆర్థికాభివృద్ధి ప్రగతి దెబ్బతిని, పి. ఎల్. 480 దిగుమతులు ఎక్కువ అయినాయి. దేశంలో ధరల పరిస్థితి ఆందోళన కలిగించేదిగా వున్నమాట వాస్తవమే. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే తక్కువ ఆదాయం, మధ్యతరగతికి చెందిన జనం ఇబ్బందులకు గురి అవుతారు.

సంవత్సరంలో ఈ సమయంలో ధరలు పెరగటంలో వైపరీత్యం ఏమీలేదు. అయితే ఈ సంవత్సరం ప్రతికూల వాతావరణ పరిస్థితులవల్ల పరిస్థితి క్లిష్టం అయింది. ఎక్కువగా ద్రవ్యం విడుదల ధరల పెరుగుదలకు దోహదం అవుతుంది. ద్రవ్యావసరాలను పరిమితిలో వుంచటానికిగాను ప్రణాళికేతర వ్యయంలో పొదుపు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వోరు డ్రాప్పులుచేయవద్దని రాష్ట్రాలను కోరడం జరిగింది. పరిపాలనా సంబంధమైన చర్యలు కూడా కొన్ని తీసుకోవడం జరిగింది. ఆహార సంస్థ వద్ద 9 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు నిలవవున్నాయి. ఆందోళన చెందనవసరంలేదు. పంచదార విషయంలో పంపిణీ విధానం విస్తృతం చేయబడుతున్నదని, వర్తకులు విపరీత లాభాలు చేయకుండా కుట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం.

వ్యవసాయం, పరిశ్రమల రంగంలో ఉత్పత్తి ప్రధాన సమస్యగా వుంటున్నది. వ్యవసాయ రంగంలో ఉత్పత్తిని అధికం చేయడానికి కొత్తరకం వంగడాలు, రకాలను అభివృద్ధి చేయడం జరిగింది. ఇందు వలన ఉత్పత్తి ఫలాలు స్థిరపడ వచ్చును. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి రేటులో మాంద్యం ఆందోళన కరంగా వుంది. మిసాయింపు పరిస్థితిని హెచ్చిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యల ప్రభావం రెండు, మూడేళ్ళ తరువాత గాని తెలియదు. అంతవరకు స్థాపితశక్తిని పూర్తిగా వినియోగించడానికి పరిశ్రమలు కృషి చేయడం అవసరం. ఈ సందర్భంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏమిటో మీకందరికీ తెలిసినవే.

ఇక రక్షణ విషయంలో స్వయం సమృద్ధిగాను పటిష్టమైన ఉత్పత్తి ప్రతిపాదిక నిర్మించబడుతున్నదని శ్రీ జగ్‌జీవన్‌రాం చెప్పారు. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1961—62 లో రు. 41 కోట్ల నుండి 1971—72 లో రు. 138 కోట్లకు పెరిగింది. 1972—73 లో ప్రపంచ యుద్ధం నాటి 25 పౌండర్ల స్థానే కొత్త రకం ఆయుధాల ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. అయుదాలెత్తులో పెద్ద ఎత్తున ఉత్పత్తి జరుగుతుంది. ఎం. కె. II లైటరు కాలేజి అభివృద్ధికి పని జరుగుతోంది. రక్షణ సేవల నిమిత్తం 9 ఎం. ఎం. పిస్టలు, పౌర వినియోగం నిమిత్తం 32 ఆంగుళాలపిస్టలు ఉత్పత్తిని చేబట్టనున్నారు. కాల్బలానికి, టాంకులకు అవసరమైన మధ్యరకం మిషన్ల ఉత్పత్తికి ఒక ప్రాజెక్టుకు ప్రభుత్వం నుండి మంజూరు లభించింది.

ఆధునిక ఆయుధాలకు కావలసిన 58 రకాల ప్రత్యేక ఉక్కులను ఉత్పత్తి చేయడానికి కాస్పూరులోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ప్రాంతంలో ఒక ప్రత్యేక ఉక్కు ఫ్యాక్టరీని స్థాపిస్తున్నారు. వాలుగైదు సంవత్సరాలలో ఈ ముడిసరుకు విషయంలో స్వయం సమృద్ధం అవుతాయి. ప్రాపెలెంట్సు అమరాలను తీర్చే నిమిత్తం ఒక కొత్త కర్మాగారాన్ని స్థాపించదలచాము. ప్రయివేటురంగంలో నిర్మించబడిన ఉత్పాదన శక్తిని కూడా విశేషంగా వినియోగించుకుంటున్నాము. రక్షణ శాఖకు అవసరమైన వస్తువుల నాణ్యత పరిశ్రమలకు నిరుక సరంటే నిమిత్తం బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలో సాంపుల్ రూంలు కొనసాగుతున్నాయి. వీనిలో 14000 వస్తువులు ప్రదర్శించబడుతున్నాయి.

స్వాగతోపన్యాసంలో మండలి అధ్యక్షుడు శ్రీయమ్మెన్‌మాపిల్లై వ్యవసాయభూములైన పరిమితివిధించడానికి సంబంధించిన వ్యవసాయ అదాయాలపైన సమగ్ర విధింపు న్యాయంగా వుండగలదని సూచించారు. పట్టణ ఆస్తులపైపరిమితి విధింపు వల్ల గృహనిర్మాణ కార్యక్రమం దెబ్బతింటుందని ఆయన అన్నారు. ఉత్పత్తి రేటు 1971 లో 3 శాతంకు దిగజారిపోయిందని, పరిశ్రమల పెరుగుదలను ప్రోత్సహించవలసిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. 1974 నుండి అభివృద్ధి రేటును ఉపసంహరించబడనున్నందున అందుకు బదులుగా ప్రోత్సాహాలను కల్పించాలని శ్రీ యమ్మెన్ మాపిల్లై కోరారు.

శ్రీ దీపక్ బాంకర్ వందన సమర్పణ చేశారు.

మండలి శ్రీ సుమ్మెన్‌మాపిల్లై అధ్యక్షులుగాను, శ్రీయుతులు దీపక్ బాంకర్, కె. రాజగోపాలచెట్టి, హెచ్. పి. కోర్డియా, ఎన్. శంకర్‌లను ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎన్. శ్రీనివాసన్‌ను కోశాధికారిగాను ఎన్నుకొన్నది.

హైదరాబాద్ గుర్రపు పందెములు: 13 వ తేదీ హాండీ కాప్‌లు

అశ్వ ఘోష్

హైదరాబాద్, ఆగస్టు 8 : ఇక్కడ గుర్రపు పందెములో రెండవ రోజు అనగా 13వ తేదీన జరిగే వాటిల్లో ఈ దిగువ పేర్కొన్నవి హాండ్‌కాప్‌లు.

బెంగుళూరు ఉర్ఫ్‌క్లబ్ కప్ (సుమారు) 1200 మీటర్లు క్లాస్ ii

పారసువుంట్ 60 బ్లూమాక్స్ 59, ఆకాశదూత 55స్నర, అపోలో (8)—55 పాండర్ట్ 54 పిక్‌ఎస్ 52 స్నర జెబాలజ 51స్నర, బావుస్‌గస్ట్ 48 (మొత్తం 8)

షిలాంగ్‌ప్లేట్ (సుమారు 1400) మీటర్లు క్లాస్ ii

ఫైయర్ మవుంట్ 60, ఫైటింగ్ పాక్ 58, అజీం 57 స్నర, టెలియాడ్ 57స్నర, అవాన్—ఇ—షాకి56, ఫ్లయింగ్ జెట్ 55స్నర సాహిబ్—ఇ—ఆలం 51, వరల్డ్‌వింగ్స్ 47, స్పిన్‌ఆఫ్ తమిళనాడు 46 (మొత్తం 9).

కే.శి. ట్యాతనకుపో రాజస్మారక గోల్డ్ కప్ (సుమారు) 100 మీటర్లు క్లాస్ iv 4 ఏళ్ళు అంతకు పైబడినవి.

జెల్‌పాయిర్ 60, గ్రాటిబ్యూడ్ 59,, రాజబాబా 58, రాజస్ 53స్నర, ప్రాణజ్యోతి 53, తాజి—ఇ—షాహి 48స్నర, రాక్ 48స్నర (మొత్తం 77)

రాజా మహబూబ్ అరన్ స్మారక ప్లేట్ (సుమారు 1000 మీటర్లు) క్లాస్ ఎ.

నోవ్రీ 60, నోబెల్‌వెంచర్ 60, పాలిటీషియన్ 60, గిల్లీ గిల్లీ 59—స్నర భీమ 58స్నర, ఫినిషింగ్‌పవర్56స్నర,రజిన్‌మహల్ 56,బెటర్‌బాయ్ 55—స్నర, రాయల్‌హెవెన్ 55—స్నర,రాయల్‌ఫ్లైట్ 55, రాయల్ పంచ్ 53—స్నర,సిండికేట్55—స్నర, వీనస్ సెనోరిటా 53. టర్బోజెట్52—స్నర, హెడ్ మిస్ట్రెస్ 51—స్నర,ఎ టు జడ్ 50—స్నర, జెనీవా 50—స్నర, రాయల్ ఎంప్రెస్ 50, గ్రాండ్ ఎలయన్స్ 49—స్నర, రాయల్‌లిల్లీ 46—స్నర, (మొత్తం 20).

హిమయత్ సాగర్ ప్లేట్ (సుమారు) 1200 మీటర్లు క్లాస్ బి 3, 4 ఏళ్ళు.

స్పార్క్‌లింగ్‌జెం 60, రెడ్‌రాయల్ 59 స్నర, రంజోల్ 58 స్నర, డీన్‌అన్నా 56 స్నర, రేసింగ్‌రోమాన్స్ 56, సర్వారీ 55—55 స్నర స్వీప్‌స్టెబార్ 56 స్నర పీపాల్ 51 స్నర నిమిపాల్ 51, స్టార్‌ఆఫ్ ఇండియా 46 స్నర మొత్తం 10.

హుస్సేన్ సాగర్ ప్లేట్ (సుమారు) 1400 మీటర్లు క్లాస్ బి. 5 ఏళ్ళు అపై బడినవారు 60, నైలోబోట్ 60, అరున్ 60 గవరూబ్ 60, మైక్‌స్లవర్ 59 స్నర, రోజి ఆఫ్ వీన్ 59, అరిస్టోక్రాట్ 57స్నర, రోమన్ స్టార్ 53, టుసుతారాన్ 49 స్నర, నత్రసూల్ 48 స్నర, స్వీప్‌గొనసర్‌కాజి 45 స్నర (మొత్తం 15.)

ఆకాశవాణి

గురువారం ఆగస్టు 10

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.04 మంగళధ్వ 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయము7.45 లలిత సంగీతం 8.20 విజయవాడవరె.

మ:—11.45 పాటశాలలకు 12.05 వాద్యసంగీతం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 గానసుధ.

సా:—5.30 సితార్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామంక్షేమ 7.00 అనగ అనగ 7.15 ఇల్లాలికి 7.30 మీరుకోరిన పాటలు 8.00 ప్రసంగం 8.15 లలిత సంగీతం 8.30 ప్రసంగం8.45జానపదగేయాలు 9.15 లయవిన్యాసం 9.30 గత 25 సంవత్సరాలలో 10.15 వీణ 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.40 తంత్రీ అల్లా తేరేనాం 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మిగానే 8.10 చిత్రసీమ 8.20 పాశ్చాత్య సంగీతం 9.00 సితార్.

మ:—2.00 ఫిల్మిగానే 2.20 ఫిల్మిగానే 2.50 సుగం సంగీత్.

సా:—5.30 కర్నాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మిగానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారత దర్శిని 7.50 వార్తలహరి 8.05 రాష్ట్రియగీత్ 8.25 సితార్ 9.00 నైరంగ్ 9.30సితార్ 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 6.55 ప్రబోధగేయాలు 7.15 సంగీతశిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 వార్తావ్యాఖ్య 7.55 వాద్యసంగీతం 8.20 నాదస్వరం

మ:—11.45 పాటశాలలకు 12.05 కె. సరస్వతి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 నాదస్వరం 2.10 చిత్రతరంగిణి

సా:—5.30 హైదరాబాద్‌వరె 6.05 ప్రాంతీయవార్తలు 6.15 గ్రామంక్షేమ 6.30 నవరస్ 6.45 చిత్రతరంగిణి 6.55 కబుర్లు 7.15 వంటసీమలు 7.35 యువ భారతి 8.00 పురవేదిక 8.30 లలిత సంగీతం 9.15 లలిత సంగీతం 9.30 నేటి మన గ్రామాలు 10.15 కె. సత్యవతి 10.30 ప్రసారసమాప్తి.

కావలిలో సినిమా పాటల పోటీలు

కావలి, ఆగస్టు 8 : "కళాజ్యోతి సాంస్కృతిక సంఘం, కావలి ప్రథమ వార్షికోత్సవ సందర్భమున సెప్టెంబరు మొదటి వారంలో లలిత సంగీతం, సినిమా పాటల పోటీలు నిర్వహించబడుతాయి. పోటీలలో పాల్గొనదలచిన వారు "శ్రీ కోమారు రమణయ్య, ప్రధాన కార్యదర్శి "కళాజ్యోతి సాంస్కృతిక సంఘం, కావలి, నెల్లూరుజిల్లా"కు వ్రాసి పూర్తి వివరములు పొందవచ్చును.



మెక్‌నీల్ & బారీ లిమిటెడ్,
ఏం. జి. రోడ్, సికింద్రాబాద్—3

ఆంధ్రప్రదేశ్‌లో ప్రశస్తి పొందిన ఆటోమొబైల్ బ్యాటరీల వ్యాపారమునకుగాను ప్రముఖ ఆటో విడిభాగముల డీలర్లనుండి, ముఖ్యంగా తగినన్ని సర్వీసు సౌకర్యములు గలవారి నుండి డీలర్ షిప్ నిబంధనలకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

సాలుకు కనీస అమ్మకపు అంచనాలు తెలియపర్చుతూ వెంటనే వ్రాయవచ్చును.

TOTEM*
TAPS • DIES • DIE NUTS
TWO-PIECE DIES

*వారియర్ మరియు టోటెం రెండూ ఒకటే

FDSB-WD-724

మీ తలనొప్పి అంతా

ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ట్రేడ్ మార్కు 'రోష్'

ఒకే ఒక సారిడన్ టాబ్లెట్ 'రోష్' తయారీ

మీ స్పెషల్ కాఫీ
ఇప్పుడు ప్రత్యేకంగా అదా అయే ప్యాకింగులో!



చిక్కనైన మంచి రుచి గల స్పెషల్ కాఫీ కొత్త అధిక స్ట్రాంగ్ రికరి—ప్రస్తుతం ప్రత్యేకంగా లాభకరమైన 400 గ్రాముల ప్యాకింగులో దొరుకుతుంది. ముఖ్యంగా కాఫీ సేవించే మీ కుటుంబం వంటి వారికోసమే! త్వరపడండి! కొత్త పెద్ద ప్యాకింగులో రికరిని కొని ఎక్కువ అదా చేయండి!

కొత్తది! అధికస్ట్రాంగ్
రికరి
ఇన్‌స్టెంట్

ACIL 147-254-TEL

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna Vijayawada. Phone : 75667 & 75226